

అనుదినం... జనస్వరం

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | గురువారం 26 అక్టోబర్ 2023 | www.navatelangana.com

విద్యను పునర్ వ్యవస్థీకరణ చేయకపోతే కూనరిల్లిపోయే ప్రమాదం

- చర్చావేదికలో పలువురు ఉపాధ్యాయులు

8లో...




కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష

- నాపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నేను గాని ..నా కుమారుడు గాని పోటీ చేస్తాం
- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

వివరాలు మెయిన్‌లో..



గులాబీలో గుబులు



- ప్యాసింజర్ లేక ఖాళీగా కారు
- గులాబీ అభ్యర్థుల్లో గుబులు
- గెలుపు పై సన్నగిల్లుతున్న ఆశలు
- కాంగ్రెస్‌లో పెరుగుతున్న వలసలు
- జిల్లాలో మారుతున్న రాజకీయ సీన్

చే...జారుతున్న నేతలు

'బండ్లు ఓడలవుతాయి... ఓడలు బండ్లు అవుతాయి' అనే సామెతకు తీసుపోని విధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మొన్నటి వరకు గులాబీ పార్టీకి కంచు కోటగా ఉన్న ఉమ్మడి జిల్లా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపుకు మళ్ళింది. అధికార బీఆర్ఎస్ పార్టీకి 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరందరికీ కేసీఆర్ తిరిగి టికెట్ కేటాయించడంతో అసంతృప్తి రాజుకుంది. సిట్టింగులకు టికెట్ ఇస్తే సహకరించమని గతంలో ఆయా నియోజకవర్గాల్లో నేతలు ఖరాకండీగా చెప్పినప్పటికీ అధిష్టానం పట్టించుకోలేదు .దీంతో ఆయా నియోజకవర్గాల్లో అసంతృప్త నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరిపోతున్నారు. ప్రధాన క్యాడర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు, ఆశావహులు పార్టీని వీడుతుండడంతో గులాబీ పార్టీ అభ్యర్థుల గుండెల్లో గుబుల్ మొదలైంది. అసంతృప్తులను బుజ్జగించేందుకు అధిష్టానం దృష్టి పెట్టకపోవడంతో అందరూ హస్తం పార్టీలో చేరిపోతున్నారు. వారం రోజుల నుండి ఈ చేరికలు పెరగడంతో ప్యాసింజర్ లేని కారుగా జిల్లాలో మిగిలిపోనుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఎన్నికల నాటికి కారు పార్టీ ఖాళీ అయ్యే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

నవతెలంగాణ -మిర్యాలగూడ

సీన్‌లో...



మునుగోడులో ముస్తాబైన ప్రజా ఆశీర్వాద సభ

- నేడు మునుగోడులో కేసీఆర్ సభ
- లక్ష మందితో సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ప్రతి గ్రామం నుండి వందలాది మందిని తరలించేందుకు కసరత్తు
- అభివృద్ధి చేసేందుకు అవకాశమివ్వండి :కూసుకుంట్ల

8లో...



ఓటువేయడానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

- ఎపిక్ కార్డులో స్వల్ప తేడాలున్నా ఓటేయ్యొచ్చు
- ఓటరు ఇన్ఫర్‌మేషన్ స్లిప్‌ను గుర్తింపుగా పరిగణించొద్దు
- కేంద్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి. కర్ణన్

7లో...

వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

వచ్చే ఎన్నికల్లో వామపక్ష లౌకిక పార్టీల అభ్యర్థులకే ఓటువేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ దామరచర్ల ,అడివిదేవులపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి , అవకాశవాద విధానాలను అవలంబిస్తుండడం తోపాటు , పార్టీ ఫిరాంపులను ప్రోత్సహించిన కేసీఆర్ నిరంకుశ పరిపాలన ను ఓటు అనే ఆయుధంతో గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలలో కుల,మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజలను అయోమయంలో నెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు చెప్పారు. మరొక్కసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బిజెపి పార్టీలను ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించేందుకు కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు , రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ , మండల కార్యదర్శి వినోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపా నాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, సుభాని, గోపి, సర్వయ్య, హనుమంతు , కోటి తదితరులు పాల్గొన్నారు.



c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

నవతెలంగాణ-నకిరేకల్



టిఆర్ఎస్ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే, నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో కేతపల్లి మండలం చీకటి గూడెం గ్రామానికి చెందిన సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుద్దే గణేష్, మాజీ వార్డు మెంబర్ కోట సైదయ్య, ఏగ్గేడి సత్యనారయణ, యగ్గిడి వినోద, బుద్దే సురేష్, బుద్దే మధు, నవీన్, ఏనాసు రాకేష్, బ్రి సాయి, కోట రాఘవేందర్, ఆలుదాసు సైదులు, సాదే నవీన్, కోట నవీన్, వెంబటి బక్కయ్య, వడ్డే సతీష్, కోట పూర్ణ చందర్ రావు, సల్లోజు జానకమ్మ, గున్న స్వాతి, కోట పద్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కేతపల్లి మండల పార్టీ అధ్యక్షులు మార వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభ పెడుతున్న అధికారపార్టీ నాయకులు

- **దసరా రోజున తుంగతుర్తిలో ఇంటింటికీ మటన్, మందు పంపిణీ**
- **ఎలక్షన్ల లోపు మూడుసార్లు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం**

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడు తుండటంతో ఓటర్లను ప్రసన్నం చేసుకు నేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకు నేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్ని స్తున్నాయి. అందులో భాగంగానే అధికార పార్టీ భారీగా ప్లాన్ చేసింది. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా రోజున మంగళవారం ప్రతి ఇంటికీ కిలో చికెన్, మందు బాటిల్, మహిళలకు రెండులీటర్ల థమ్సప్ బాటిళ్లు పంపిణీ చేసినట్టు సమాచారం.ఈ నెల 25న మండలంలోని తుంగతుర్తి, రామాన్నగూడెం గ్రామాల్లో ఓబిఆర్ ఎస్ లీడర్ గ్రామం లో బీఆర్ఎస్ కార్యకర్తలకు ఓ ప్రముఖ కాంట్రాక్టర్ ఈసారి సర్పంచి కావాలని బి ఆర్ ఎస్ కంటే ముందుగానే ఇంటింటికి కేజీ చికెన్, ఒక మద్యం బాటిల్, మహిళలకు రెండు లీటర్ల థమ్సప్ బాటిల్ పంపిణీచేశారు. ఇది కేవలం ఒక గ్రామంలో, నియోజకవర్గంలో కాకుండా మండలంలో ఏగ్రామంలో ఏపార్టీ బలంగా ఉంటే అపార్టీ నాయకులు గ్రామాల్లో పంపిణీ చేసినట్టు చర్చించుకుంటున్నారు.ఇలా పోలింగ్ నాటికి మరో రెండు సార్లు మటన్ లేదా చికెన్, మందు పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

-ఇన్‌చార్జికి రూ.10 వేలు, ఫుల్ బాటిల్

ఓటర్లకు మాంసం, మందు పంపిణీ చేసే బాధ్యతలను స్థానిక లీడర్లకు అప్పగించారు. గ్రామం మొత్తం పంపిణీ చేసే పనిని ఒక్కరికే అప్పగిస్తే ఆలస్యం అవుతుందని గ్రహించి.. రెండు, మూడు వార్డలకు ఒక ఇంచార్జీని ఏర్పాటు చేశారు. ఓటర్లకు మాంసం, మందు పంపిణీ చేసే బాధ్యతలను స్థానిక లీడర్లకు అప్పగించారు. గ్రామం మొత్తం పంపిణీ చేసే పనిని ఒక్కరికే అప్పగిస్తే ఆలస్యం అవుతుందని గ్రహించి రెండు, మూడు వార్డులకు ఒక ఇన్‌చార్జిని నియమించారు. అతని ద్వారా ఆయా వార్డుల్లో పంపిణీ చేపట్టేందుకు ప్లాన్ చేశారు. ఈ బాధ్యతలు పూర్తి చేసినందుకు ఒక్కో ఇన్‌చార్జికి రూ.10 వేలతో పాటు ఓబ్రాండెడ్ కంపెనీ ఫుల్‌బాటిల్‌ను ముందుగానే సరఫరా చేస్తున్నట్టు టాక్.

-నియోజకవర్గం లో సుమారు రూ.కోటిన్నర ఖర్చు

మూడు విడతల్లో జరిగే పంపిణీ కోసం ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి రూ.కోటిన్నర వరకు ఖర్చు చేసేందుకు మానసికంగా రెడీ అయినట్టు ప్రచారం జరుగుతున్నది. దసరా రోజున ఒకసారి, నవంబరు రెండో వారంలో ఒకసారి, పోలింగ్‌కు ముందు రోజు చివరి దఫా పంపిణీ చేయాలని ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది. దీపావళికి సైతం భారీ స్థాయిలో గిఫ్టులు రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది.

మరో ప్రధాన పార్టీపై ఒత్తిడి

అధికార బిఆర్ఎస్ చేపడుతున్న మందు, మాంసం పంపిణీ కార్యక్రమం ప్రభావం ఇతర పార్టీల పై పడే అవకాశం వుంది. అధికార పార్టీ నాయకులు మద్యం పంపిణి చెస్తుంటే ఇతర పార్టీల కార్యకర్తలు, నాయకులుమనం కూడ ఏదైనా ఇస్తే బాగుండేదిఅనే సమస్యలు వస్తున్నట్లు చర్చి జరుగుతుంది.ఈ విషయాన్ని ప్రత్యర్థి పార్టీ లోకల్ లీడర్లు తమ పార్టీ జిల్లా లీడర్లకు చేరవేశారు. తమ పార్టీ తరఫున వచ్చే పండుగలకు సైతం ఎంతో కొంత మాంసం, మందు ఇవ్వాలని ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో సదరు పార్టీకి చెందిన లీడర్లు సైతం పోటీగా గిఫ్టులు ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. అయితే తమ ఆర్థిక సామర్థ్యం మేరకు దీపావళికి స్వీట్స్, టపాసులు పంపిణీ చేయాలని ఆలోచిస్తున్నట్టు తెలు స్తుంది. ఏదేమైనా ఈసారి ఎన్నికలు డబ్బు, మద్యం, పంపిణీలతో ఒకరిపై ఒకరు విమర్శలు సంక్షేమ పథకాలు, హామీల మధ్య జోరుగా జరిగే అవకాశాలున్నాయి.

స్వామిగౌడ్ కు నివాళులర్పించిన శాసనమండలి ఛైర్మెన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్




అనారోగ్యంతో మరణించిన నల్గొండ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త వంగాల స్వామి గౌడ్ కు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి లు స్వామి గౌడ్ పార్థివద్యానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే:-నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి రాఘవేంద్ర కాలనీ లోని స్వామి గౌడ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సుంకరి మల్లేష్ గౌడ్, కటికం సత్తయ్య గౌడ్, దత్త గణేష్ తదితరులు ఉన్నారు.

నివాళులర్పించిన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు:-తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, నార్కట్‌పల్లి వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి, సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్నలు ప్రముఖ వ్యాపారవేత్త వంగాల స్వామి గౌడ్ పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.

వాట్సాప్ పై డేగ కన్ను

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వాట్సాప్ గ్రూపులో వచ్చే ప్రతి రాజకీయ సమాచారం పై డేగ కన్ను ఉంటుందని. ఎస్ఐ సైదాబాబు హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వాట్సప్ గ్రూప్ అడ్మిన్లతో ఎన్నికల సందర్భంగా వాట్సప్ గ్రూపులో వచ్చే సమాచారంతో పై పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మిన్లదేనని అభ్యంతరమైన రాజకీయ వివాదాలు సృష్టించే పోస్టింగులు పెడితే అడ్మిన్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రూప్ అడ్మిన్ లు పూర్తి బాధ్యత తీసుకొని వివాదాస్పద వ్యాఖ్యలు పోస్టింగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రూప్లో సభ్యులతో సమన్వయం చేసుకొని. రాజకీయపరమైన సంభాషణ చేసుకోవడం, దూషణలు చేయడం పట్ల జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి, దూషణలు పరస్పర వాదనలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వాట్సప్ గ్రూపులు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అయ్యే విధంగా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. గ్రూపులో వివాదం సృష్టించే వారిని వెంటనే తొలగించాలని లేనిపక్షంలో గ్రూప్ అడ్మిన్ లు. సమాచారం పోస్ట్ చేసిన వారు, సమాచారాన్ని మద్దతు తెలిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాట్సఅప్ గ్రూప్ అడ్మిన్ ల పాల్గొన్నారు.

అసత్య ప్రకటనలు మానుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్గొండ పట్టణం 14వ వార్డు సీపీఐ(ఎం) పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరారని ప్రకటన ను సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి.సలీమ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం పట్టణంలోని 14వ వార్డు నుండి సీపీఐ(ఎం), పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరారని ఆ పార్టీ కార్యకర్తలను కొంతమందిని పిలుచుకొని కండువాలు మార్చుకొని తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.14వ వార్డులో బీఆర్ఎస్ లో చేరిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు కానీ, సానుభూతిపరులు గాని ఎవరూ లేరని తెలిపారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తిప్పర్తి మండలం మామిడాల గ్రామంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ముత్యాలమ్మ గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార కార్యక్రమానికి పార్టీ శ్రేణులు శ్రీకారం చుట్టారు. తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, పాదూరి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ నాగమణి అంబేద్కర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టి 6 గ్యారంటీ స్కీముల ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు. గ్రామ ప్రజలంతా ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండగా ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శ్రీరాములు, వెంకటాద్రిపాలెం సర్పంచ్ దొంతిని నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణం 3వ వార్డు శేషమ్మగూడెం గ్రామానికి చెందిన 20 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య సమక్షంలో వారంతా కాంగ్రెస్ పార్టీ చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు శ్రీను గౌడ్, కొప్పు చంద్రయ్య గౌడ్, దూడ లింగయ్య, గాదరి సైదులు, గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తాటాకు చప్పుళ్లకు భయపడను

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డు శివారులో ఉన్న పెట్రోల్ బంకు తగలబెట్టలనే ఉద్దేశంతో గుర్తుతెలియని దుండగులు బంకు వెనుక ఉన్న జమ్మి కి నిప్పు పెట్టడం పిరికిపంద చర్యని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పెట్రోల్ బంకును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఇబ్బందులకు గురి చేసేందుకే ఏడాదికాలంలో మూడుసార్లు జమ్మికి నిప్పు పెట్టారని తెలిపారు. తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తిని తాను కాదన్నారు. ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని, తనను రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప ఇలా ఆస్తులను ధ్వంసం చేయడం సమంజసం కాదన్నారు. పదిమందికి జీవనోపాధి కల్పించే వ్యాపార సంస్థలపై దాడులు చేయడం ఆందోళనకరమన్నారు. ఈ చర్యకు పాల్పడ్డ గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కొండ శంకర్, రియాజ్ ఖాన్, యూసుఫ్, రాజశేఖర్, వంటపాక సతీష్, చెనగోని నాగరాజు, కొండ శ్రీను, జానీపాష, సాయి కుమార్, సైదులు, పశుపతి, నరేష్ పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

పాలకూరి పాపయ్య మృతి బాధాకరం

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పాలకూరి పాపయ్య మృతి బాధాకరమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని నాగులపహాడ్ గ్రామవాసి,మండల విలేకరి పాలకూరి రవికుమార్ తాత పాలకూరి పాపయ్య ఇటీవల మృతిచెందగా గ్రామంలోని వారి గృహానికి రమేశ్‌రెడ్డి విచ్చేసి మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండలి పిచ్చయ్య, సుదర్శన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జగ్గారెడ్డి, రాయి రమేష్, బోడ వెంకన్న పాలకూరి నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని అల్వాలపురం, ద్వారకుంట మంగళ్‌తండా, చిమిర్యాల గ్రామాలలో ప్రచారం నిర్వహించి ఆమె మాట్లాడారు.ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొరకుంట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, కార్యదర్శి పాలకి సురేష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలకు పైగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరారు.అదేవిధంగా మంగల్‌తండా గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు వీరునాయక్ ఆధ్వర్యంలో పద్మావతిరెడ్డికి ఘన స్వాగతం పలికి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ద్వారకుంట గ్రామంలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని వివిధ పార్టీల నుండి కొండా పూర్ణచంద్రరావు, లాలు వారితో పాటు 50 కుటుంబాలకు పైగా కాంగ్రెస్‌లో చేరారు. వీరిని పద్మావతిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మహబూబ్ జాని, మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, సీతారాంరెడ్డి, వెంకటాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, గురవయ్య, హనుమంతరావు, రామకృష్ణ, నర్సింహారావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి

- ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం జిల్లాకేంద్రంలో కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి శంకర్ విలాస్ సెంటర్, గాంధీ చౌరస్తా మీదుగా నూతన బస్టాండ్ వరకు జిల్లా పోలీసు, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కవాత్‌ను ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు.ఎన్నికల నియమావళి పట్ల, ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల ప్రజలకు, పౌరులకు అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసు ఫ్లాగ్‌మార్చ్ (పోలీసు కవాతు) ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళి లోబడి నడుచుకోవాలన్నారు.బాధ్యతగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెడితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్రబలగాలు జిల్లా అంతటా కవాతు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు ప్రభాకర్‌సింగ్, గణేష్, జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ నాగభూషణం,డీసీఆర్‌బీ డీఎస్పీ రవి,ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజేష్, మహేష్,సీఐలు రాజశేఖర్, అశోక్‌రెడ్డి, సర్కిల్ ఎస్సైలు,ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని 27వ వార్డు దీక్షిత్ నగర్‌కాలనీ పూసల బజార్ నుండి 95 కుటుంబాలు 400 మంది పూసలవాళ్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తాను ఈ ప్రాంత వాసిగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం చేయాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యేగా వచ్చానన్నారు 95శాతంకు పైగా సమస్యలు ఇప్పటికే పరిష్కరించా న్నారు. తనపై పార్టీపై నమ్మకంతో నూతనంగా పార్టీలో చేరిన తెప్పని రాములు, మట్టపల్లినాయుడు, శ్రీనివాసరావు, తెప్పని గురుమూర్తి, తోట సుబ్బారావు కు ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కులనాగేశ్వర్‌రావు, జేసీసీడీ సైదులు పాల్గొన్నారు.





'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడాపోటీలు మానసికోల్లాసం కలిగిస్తాయని గ్రామ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య అన్నారు.బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు కమిటీ నిర్ణయం ప్రకారం నడుచు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ బిట్టు అంత య్య,ముసుకులవీరారెడ్డి,నిర్వాహకులు పాల్గొన్నారు.

అభ్యుదయ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో అభ్యుదయ యువజన సమాఖ్య యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీనీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రేగులమహేందర్, ఉపాధ్యక్షుడిగా పాలబిందెల ఉమేష్, కార్యదర్శిగా కారుపోతుల సంతోష్, సహాయ కార్యదర్శిగా ననుబాల బలరామ్, కోశాధికారిగా నక్క మహేష్, క్రీడా కార్యదర్శిగా కోల వేణు, సాంస్కృతిక ఇన్‌చార్జిగా రశీద్, గౌరవ సలహా దారులుగా కారుపోతుల రాజ్ కుమార్, కొడిదల అంజి,నక్క నాగరాజు, పాక యాకన్న, కొడిదల రాజు, బేతు ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రేగుల మహేందర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో యూత్ ని బలోపేతం చేయడానికి అందర్నీ కలుపుకుపోతూ అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తా శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయపెల్లి కిషన్,కాకర్ల రమేశ్, కోల మహేష్,దయా యాదవ్,రేగుల మహేష్,చెరుకు యాకస్వామి, కారుపోతుల శ్రీకాంత్, భూపతి రాజు,కారుపోతుల మహేష్ పాల్గొన్నారు.



హత్య కేసులో నిందితుల అరెస్టు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆస్తి అప్పుల విషయంలో భర్తతో గొడవపడి కుమారుడితో కలిసి భర్తను అతి కిరాతకంగా కత్తిపీటతో చంపిన నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.ఈ మేరకు తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారిగౌడ్, ఎస్సై ప్రవీణ్ కుమార్ నిందితులను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టి మాట్లాడారు. మృతుడు భూక్యా హర్యా అప్పులు చేసి అవి తీర్చడానికి పొలం అమ్మాడు.వచ్చిన డబ్బులు ఇంట్లో ఇవ్వకుండా రోజు తాగి వేధిస్తున్నాడనే కారణంతో భూక్యా కైక తన కుమారుడైన సురేష్‌తో కలిసి పథకం పథకం ప్రకారం నిద్రిస్తున్న హర్యా ను కత్తిపీటతో కిరాతకంగా దాడి చేసి చంపి పారిపోయారు.కొంతకాలంగా అదును కోసం ఎదురుచూస్తున్నారు.తమపై కేసు నమోదైన విషయాన్ని తెలుసుకొని తుంగతుర్తి కోర్టు వద్దకు లాయర్‌ను కలవాలనే ఉద్దేశంతో తుంగతుర్తి హైవే పై జంక్షన్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు.నిందితులను సరైన సమయంలో పట్టుకోవడం పట్ల ఏఎస్ఐ రామ్‌కోటి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, రైటర్ నరేష్,అశోక్, సతీష్ రవి లకు డీఎస్పీ నాగభూషణం అభినందనలు తెలిపారని తెలిపారు.



బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఈనెల 27న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే సూర్యాపేట జనగర్జన సభను విజయవంతం చేయాలని ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి జంపాల వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం గుంజలూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జన గర్జన సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎంత ఖర్చుపెట్టిన రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది బీఆర్ఎస్‌కు వేసినట్లేనని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఉపాధ్యక్షుడు దొంగరి అంజయ్య, మండల నాయకులు ధరావత్ జాన్ నాయక్, ఉపోజు బ్రహ్మచారి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్


సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మోతె మండలం బుర్కచర్ల, మేకలపాడు తండా గ్రామాలలో కాంగ్రెస్‌కు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై భారీగా చేరికలు జరుగుతున్నాయని, పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచితస్థానం,గౌరవం కల్పిస్తామన్నారు.వారు పార్టీ ఎదుగుదలకు, విజయానికి కృషి చేయాలని కోరారు.వారి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నవతెలంగాణ

తుదిశ్వాస వరకు ప్రజలకు సేవచేస్తా

● ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ ప్రజలకి తనతుది శ్వాస వరకు సేవ చేస్తానని, రెండుసార్లు ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యురాలుగా, ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి ,నన్ను రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా ఈ స్థాయికి తీసుకువచ్చారని, ఆలేరు ప్రజల రుణం తీర్చుకోలేనిదని, ముఖ్యమంత్రి కేసీఆర్, నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. నవతెలంగాణతో ముఖాముఖి

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి ?

గత పాలకుల నిర్లక్ష్యనికి లోనైన ఆలేరు నియోజకవర్గం, గత తొమ్మిది సంవత్సరాల నుండి అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. నా భర్త గొంగిడి మహేందర్ రెడ్డిగారి సహకారంతో గత 9 సంవత్సరాల నుండి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి కృత నిశ్చయంతో పని చేశాను. అలాగే నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ.3000 వేలకోట్లు తీసుకువచ్చాను.

నియోజకవర్గ అభివృద్ధి గురించి వివరించండి ?

మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరణ పనులు చేపట్టాను. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చెరువులు నియోజకవర్గంలో నింపాను. మల్లన్న సాగర్ ద్వారా, తుర్కపల్లి ,బొమ్మల రామారాం మండలాలకు సాగు , త్రాగునీరు, గుండాల మండలానికి రిజర్వాయర్ నుండి సాగు త్రాగునీరు అందేలా చేశాను. సాగు నీరు పంపిణీతో ఎడారిగా ఉన్న ఆలేరు నియోజకవర్గం, సస్యశ్యామలంగా మారింది. పాడి పంటలతో ఆలేరు నియోజకవర్గం కలకలలాడుతుంది.

మంత్రుల సహకారం ఎలా ఉంది ?

ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖామంత్రి, కేటీఆర్ , ఆర్థిక శాఖామంత్రి, తన్నీరు . హరీష్ రావు, విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు ఆలేరు నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధుల సహకారంతో మరింత అభివృద్ధి కొరకు ప్రణాళిక బద్దంగ పని చేశాను.

కాంగ్రెస్, ఇతర పక్షాలు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదు అంటున్నాయి ?

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలు అమలు కానివని, మాయమాటలు చెబుతూ ప్రజలను అయోమయ స్థితి గురి చేసేందుకు కుట్ర చేస్తున్నారు, ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ సారాధ్యంలో జరుగుతున్న అభివృద్ధికి స్వాగతం తెలుపుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం లో 187 గ్రామాలకు బీటీ రోడ్లు, సిసి రోడ్లు , పల్లె దావకాన ఏర్పాటు, భవన నిర్మాణాలు చేపట్టాను. మిషన్ కాకతీయ ద్వారా 534 చెరువుల పూడికతీత ,39 చెక్ డ్యాముల నిర్మాణం జరిగింది. గ్రామ పంచాయతీలకు 52 కొత్త భవనాలు నిర్మించాము. 39 కొత్త గ్రామపంచాయతీలుగా, తండాలు గూడాలను ఏర్పాటు చేశాను. మూడు కోట్లతో మైనారిటీలకు పీర్లకోట్టాలు, కబ్రిస్తాన్ ప్రహరీ గోడ, నిర్మాణాలు, కుల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీ హాల్స్ పెంచడం జరిగింది. తుర్కపల్లి మండలంలో పొడు భూముల పంపిణీ, మాటూరు గ్రామంలో 93 ఎకరాలకు వ్యవసాయ భూమి పట్టాల అందజేశాం. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత అభివృద్ధి పనులు సేవ చేసేందుకు మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను. ప్రజల నుండి తమకు అపూర్వ స్పందన మద్దతు లభిస్తోంది.

సేవా కార్యక్రమాల గురించి వివరించండి ?

సొంత నిధులు, కొందరు దాతల సహకారంతో ఎమ్మెల్యేగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశా, ఆత్మకూరు మండలం సస్య శ్యామలం కొరకు బునాదిగాని కాలువ నిర్మాణానికి 56 లక్షలు వెచ్చించ, నీరుద్యోగ యువతకు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పోటీ పరీక్షల కొరకు, శిక్షణ తరగతులు ఏర్పాటు, ఉచితంగా పుస్తకాల పంపిణీ చేశాను, పరిశ్రమలలో ఉద్యోగాల ఏర్పాటుకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది.

నియోజకవర్గంలో అభివృద్ధి పనుల గురించి వివరించండి ?

ఆలేరు నియోజక వర్గము లో ఇంటింటి కి పరిశుధమైన త్రాగు నీటిని సరపర చేసుకోవడం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు పనులు, 48 కోట్ల తో ఆలేరు నుండి మోత్కూరు వరకు వయా గుండాల బిటి డబుల్ రోడ్, 14 కోట్ల 50 లక్షలతో నాబార్డ్ నిధుల ద్వారా సుద్దాల మరియు పల్లె పహాడ్ మధ్యన బ్రిడ్జి నిర్మాణము, 2 కోట్ల 10 లక్షల తో మాసాన్ పల్లి మరియు గంగాపురం మధ్యన బ్రిడ్జి నిర్మాణము, 2 కోట్ల 20 లక్షల తో అనంతారం నుండి తెర్యాల వరకు బీటి రోడ్ నిర్మాణము, 10.00 కోట్ల తో రాయగిరి నుండి యాదగిరిగుట్ట వరకు (4) లైన్ల రోడ్ మరియు బ్రిడ్జి నిర్మాణము సి ఆర్ ఆర్ ద్వార రోడ్ల నిర్మాణమునకు, ఎం ఆర్ ఆర్ ద్వార రోడ్ల నిర్మాణమునకు నిధుల కేటాయింపు, నియోజకవర్గము లో(12) విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణము, మిషన్ కాక తీయ మొదటి విడత ద్వారా వివిధ గ్రామాలలో దాదాపు (114) చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టాం మిషన్ కాక తీయ రెండవ విడత ద్వారా వివిధ గ్రామాలలో దాదాపు (137) చెరువుల పునరుద్ధరణ పనులు నిర్వహించాం.మిషన్ కాక తీయ మూడవ విడత ద్వారా వివిధ గ్రామాలలో దాదాపు (176) చెరువులు అభివృద్ధి పనులు చేశాం. మిషన్ కాక తీయ నాలుగవ విడత ద్వారా వివిధ గ్రామాలలో దాదాపు (108) చెరువుల పునరుద్ధరణ పనులు నిర్వహించాం. నియోజకవర్గము లో (10) చెక్ డాం నిర్మించుకోవడము జరిగినది. నియోజక వర్గం లో (13) చెక్ డం లు మరమ్మతులు చేసుకోవడం జరిగినది. 27500 ఎంటి కెపాసిటీ తో గోదాముల నిర్మాణము చేసుకోవడము జరిగినది. బొమ్మల రామారం నుండి కొండమడుగు మెట్టు వరకు డబుల్ రోడ్, బొమ్మల రామారం నుండి కొండమడుగు వరకు మిగిలిపోయిన డబుల్ రోడ్ మంజూరు, ఆలేరు నుండి జీడికల్ బీటి రోడ్ వెడల్పు పనులు పూర్తి చేయడం జరిగినది.

నియోజక వర్గము లో పాటశాల అదనపు తరగతి గదుల నిర్మాణము, సీడీపీ నిధుల తో సీసీ రోడ్లు మరియు కమ్యూనిటీ హాల్స్ నిర్మించుకోవడం జరిగినది. ఆలేరు మరియు కొలనుపాక లో 2 బి ఎచ్ కె ఇండ్ల నిర్మాణము కొరకు (51) గ్రామ పంచాయతి కార్యాలయములు నిర్మించుట, పి ఎం జి ఎస్ వై, క్రింద రోడ్ల నిర్మాణము చేయడము జరిగినది. ఆలేరు పట్టణములో రైల్వే గేటు దగ్గర ఆర్ యు బి ,అండర్ పాస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఆలేరు బాలికల గురుకుల పాటశాల / జూనియర్ కళాశాల లో మౌలిక వసతుల నిర్మాణము చేయడము జరిగినది. ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణము, ఆలేరు నుండి కొలనుపాక వరకు బీటి రోడ్ వెడల్పు పనులు పూర్తి చేయుటకు, చీకటిమామిడి నుండి మూడు చింతల పల్లి వరరకు డబుల్ రోడ్ మంజూరు, 2 కోట్ల 40 లక్షల తో పిల్లిగుండ్ల తండ కు బీటి రోడ్, తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు బీటి రోడ్ రెన్యువల్ మంజూరు, ఆలేరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణము (14) అంబేద్కర్ భవనముల కొరకు నిధుల మంజూరు, ఆలేరు లో ఐటిఐ కాలేజీ నిర్మాణము, బాలన్స్ వర్క్, ఆలేరు లో ఐటిఐ కాలేజీ కొరకు మౌలిక సదుపాయాల కోరకు, ఆలేరు లో ఆరోబి పూర్తి చేయుటకు, ఎస్ టి తండాలకు రోడ్ల నిర్మాణము మంజూరు, ఎస్ డి ఎఫ్ నిధులతో సీసీ రోడ్లు నిర్మించు కోవడం జరిగినది. (20) కొత్త అంగన్వాడి బిల్డింగ్స్ నిర్మాణమునకు మరియు రిపేరు చేయుటకు నిధుల మంజూరు, ఆలేరు ఎన్ ఎచ్ 163 నుండి ఆలేరు - జీడికల్ వయా మంతపురి , మాటూరు , గోలను కొండ కు రోడ్ మరమ్మతులు, ఆలేరు లో బాలికల గురుకుల పాటశాల / జూనియర్ కళాశాల లో అదనపు వసతి గదుల నిర్మాణమునకు, (13) ముదిరాజ్ భవనముల మంజూరు, ఆలేరు పట్టణము లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము నిర్మించాం. ఆలేరు లోని మండల పరిషతు కార్యాలయ నిర్మించడం జరిగినది. ఆలేరు లో ఐటిఐ కాలేజీ ప్రహరి గోడ నిర్మాణము, 6 కోట్ల 98 లక్ష ల తో యాదగిరిగుట్టలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనము ఏర్పాటు, 2 కోట్ల 25 లక్ష ల తో యాదగిరిగుట్టలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనము, యాదగిరిగుట్ట లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు, నియోజక వర్గము లో అదనపు తరగతి గదుల మంజూరు, యాదగిరిగుట్ట మండలము లోని చిన్న కందుకూరు, వంగపల్లి మరియు మాసాయి పేట ఆలేరు , రాజాపేట , రఘునాథ పురం షారాజీపేట, మాధాపురం మొదలగునవి ఆలేరు లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు గదుల నిర్మాణము, మంత్రి కేటీర్ సహకారముతో హెచ్ఎండిఏ నిధుల నుండి బొమ్మల రామారం మండలము నకు 5 కోట్ల 70 లక్షలు మంజూరు, ఎం ఐ నిధుల ద్వారా ముఖ్య మంత్రి సహకారము తో నియోజక వర్గం లో ముస్లిం సోదరులకు అషూర్ ఖాన(పీర్ల కొట్టం) , ఈద్గా మరియు ఖబ్రస్తాన్ ల ప్రహరి గోడల నిర్మాణము చేపట్టాము.

ప్రభుత్వ పథకాలు పక్కదారి పడుతున్నాయని ప్రతిపక్షాలు అంటున్నాయి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత ప్రభుత్వాల హయాములో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు పైరవికారులకు , పార్టీ కార్యకర్తలకి దక్కేవి. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఆ పరిస్థితి లేదు. పైరవీలకు తావులేకుండా పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందుతుంది.

డబుల్ బెడ్ రూమ్స్, దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే అంటున్నారు ?

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళిత బంధు గృహలక్ష్మి పథకాలు సంబంధిత అధికారుల చేత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసాం. ఒకేసారి దరకాస్తు చేసుకున్న వారందరికీ న్యాయం జరగదు.మళ్లీ ఎమ్మెల్యేగా ప్రజలను అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. ప్రతి అర్హునికి అందేలా కృషి చేస్తా.

ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు గురించి ఉద్యమాలు జరుగుతున్నాయి

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ గతంలోనే కలెక్టర్ నివేదిక, రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి నివేదిక అందజేయడం జరిగింది. శాసనసభలోను ప్రస్తావించాను. ముఖ్య మంత్రి కేసీఆర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటారు.



సోషల్ మీడియాపై గట్టి నిఘా

● బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి
● కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాపై గట్టిగా ఉంచాలని, అలాగే బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టికి సాధించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, బ్యాంకు ట్రాన్సాక్షన్స్ మానిటరింగ్ సెల్‌లను (ఎంసీఎంసీ)ను ఎస్పీ రాహుల్ హెగ్డే , అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం సి ఎం సి)ఏర్పాటు చేశామన్నారు.ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తల ను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిపై తక్షణమే స్పందించడం జరుగుతుందని అలాగే శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, మరియు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించ దానికి మీడియా పూర్తి సహకారం అవసరమన్నారు.బ్యాంకు ట్రాన్సాక్షన్ మానిటరింగ్ సెల్ నందు బ్యాంకు సిబ్బంది డిజిటల్ లావాదేవీల పై రోజువారి జరుగు ఖాతాల వివరాలు, ఎక్కువ మొత్తంలో ఖాతాలలో జమ చేయడం , ఎక్కువ ఖాతాలకు డబ్బులు పంపడం లాంటివి జరుగుతున్న ఖాతాలపై ఈ సెల్ రోజువారి వివరాలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు పౌర సంబంధాల అధికారి ఏ. రమేష్‌కుమార్, డీఐడీఎం బాపూజీ, ఈఐఈ మల్లేశం, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్

● ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరిన జెడ్పీటీసీ, ఎంపీపీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్గొండ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి మరో ఊహించని షాక్ తగిలింది. తిప్పర్తి జెడ్పీటీసీ,గుత్తా ప్రధాన అనుచరుడు పాశం రాంరెడ్డి, తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, రైతుబంధు మండల అధ్యక్షుడు ముత్తినేని శ్యామ్,వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి బుధవారం హైదరాబాదులోని టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలి



నవతెలంగాణ-నాగారం

ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పిలుపుని చాచరు.బుధవారం ఆయన మండలంలోని పేరబోయినగూడెం, నర్సింహులగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గోదావరి జలాలు తీసుకువచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని శశశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు.కల్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్, అనేక సంక్షేమపథకాలతో తెలంగాణ ప్రజలను కాపాడుకుంటున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు కారు గుర్తుకు ఓటేసీ కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, ఎంపీపీ కూరంమణివెంకన్న, వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, ,సర్పంచులు తీగుళ్ల స్వరూప ప్రశాంత్, ధరావత్ గణేష్ ,బీఆర్ఎస్ నాయకులు దోమల బాలమల్లు, తరాల ఆంజనేయులు, పేరాల యాదగిరి, ఎంపీటీసీలు వడ్డే పరుశరాములు,ఈరెటి స్వప్న, అంజి తదితరులు పాల్గొన్నారు.



గ్యారేజ్‌కు కారు..?

● చే....జారుతున్నా నేతలు ● ప్యాసింజర్ లేక ఎంటిగా కారు ● గులాబీ అభ్యర్థుల్లో గుబులు
● గెలుపు పై సన్నగిల్లుతున్న ఆశలు ● కాంగ్రెస్ లో పెరుగుతున్న వలసలు ● జిల్లాలో మారుతున్న రాజకీయ సీన్

నవతెలంగాణ -మిర్యాలగూడ

'బండ్లు ఓడలవుతాయి... ఓడలు బండ్లు అవుతాయి'. అనే సామెతకు తీసుపోని విధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. మొన్నటి వరకు గులాబీ పార్టీకి కంచు కోటగా ఉన్న ఉమ్మడి జిల్లా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపుకు మళ్ళింది. అధికార బీఆర్ఎస్ పార్టీకి 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరందరికీ కెసిఆర్ తిరిగి టికెట్ కేటాయించడంతో అసంతృప్తి రాజుకుంది. సిట్టింగులకు టికెట్ ఇస్తే సహకరించమని గతంలో ఆయా నియోజకవర్గాలలో నేతలు కారకండీగా చెప్పినప్పటికీ అధిష్టానం పట్టించుకోలేదు దీంతో ఆయా నియోజకవర్గాలలో అసంతృప్త నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరిపోతున్నారు. ప్రధాన క్యాడర్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు, ఆశావహులు పార్టీని వీడుతుండడంతో గులాబీ పార్టీ అభ్యర్థుల గుండెల్లో గుబుల్ మొదలైంది. అసంతృప్తులను బుజ్జగించేందుకు అధిష్టానం దృష్టి పెట్టకపోవడంతో అందరూ హస్తం పార్టీలో చేరిపోతున్నారు. గత వారం రోజుల నుండి ఈ చేరికలు పెరగడంతో ప్యాసింజర్ లేని కారుగా జిల్లాలో మిగిలిపోనుంది. కాంగ్రెస్ అగ్ర నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కుందూరు జానారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నలగొండ, కోదాడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ నియోజకవర్గలలో పార్టీ ఫిరాయింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గులాబీ కండువను వదిలేసి కాంగ్రెస్ కండువాను కప్పుకుంటున్నారు. అధికార బీఆర్ఎస్ లో ద్వితీయ శ్రేణి నేతలు పార్టీలు మారుతుండడంతో జిల్లాలో వేగంగా రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఎన్నికల నాటికి కారు పార్టీ ఖాళీ అయ్యే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పెద్ద ఎత్తున వలసలతో కాంగ్రెస్ పార్టీ జోష్ మీదుంది. గులాబీ పార్టీలో స్థానిక నేతలపై ఉన్న ఆసంతృప్తి ఎన్నికల్లో తీవ్ర పరాభవం ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జరగబోయే ఎన్నికల్లో వామపక్షాలతో జతకట్టిన కాంగ్రెస్ జిల్లాలో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉంది.

ఆ....నియోజకవర్గాలలో...

నల్గొండలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో ఇప్పటికే కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా శాసనమండలి చైర్మెన్‌గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్న పాశం రామ్ రెడ్డి తో పాటు చాలా మంది సర్పంచులు అధికార పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో మరికొంతమంది కాంగ్రెస్లో చేరుతారని ప్రచారం నడుస్తుంది. చాలావరకు అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్లోకి వలసలు పోతున్నారు. దీంతో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కి కష్ట కాలాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఒక కౌన్సిలర్ పార్టీకి రాజీనామా చేసి ఆల్ ఇండియా ఫార్మూలా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అసంతృప్తిగా ఉన్న మరో రాష్ట్ర నేత చాడా కిషన్ రెడ్డి చే జారుకుండా ముందస్తుగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు కిషన్ రెడ్డిని వెంటబెట్టుకుని బుధవారం హైదరాబాదులో సీఎం కేసీఆర్ ను కలవగా బుజ్జగించినట్లు సమాచారం. అయినప్పటికీ భవిష్యత్తులో మరికొంతమంది పార్టీ మారే అవకాశం ఉండడంతో ఆ నియోజకవర్గంలో కారు ఖాళీ అయ్యే అవకాశం కనిపిస్తుంది.

కోదాడ, హుజూర్‌గర్ లో అదే సీన్

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీలో వలసలు పెరిగిపోతున్నాయి. కోదాడలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రావు, బీఆర్ఎస్ ముఖ్య నేత పాండురంగారెడ్డి తోపాటు ముఖ్యమైన నేతలు ఎప్పటికి గులాబీ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. హుజూర్‌నగర్ లో కూడా సర్పంచులు, కౌన్సిలర్లు ద్వితీయ శ్రేణి నాయకులు ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కాంగ్రెస్‌లో చేరేందుకు ఆ పార్టీ అగ్ర నేతలతో టచ్‌లో ఉన్నట్టు సమాచారం. రెండు నియోజకవర్గాల్లోనూ 50 వేలు తక్కువ కాకుండా మెజార్టీ వస్తుందని మెజార్టీకు ఒక్క ఓటు తగ్గిన రాజకీయ నుంచి తప్పుకుంటానని ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు దానికి అనుగుణంగా మెజార్టీ సాధించే విధంగా అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున వలసలను ప్రోత్సహిస్తున్నారు.

నాగార్జునసాగర్ లో కారు ఫంచర్

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కారు టైరు ఫంచర్ అయింది. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య అకాల మరణంతో ఉప ఎన్నిక రావడంతో కుమారుడు నోముల భగత్ బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలిపించింది. ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్ ఒక సామాజిక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడంతో మిగిలిన సామాజిక వర్గాల నేతలు. గుర్రుగా ఉన్నారు. భగత్ కు టికెట్ ఇవ్వొద్దని స్థానిక నేతలు అధిష్టానం కోరినప్పటికీ అధిష్టానం పెడచెవిన పెట్టి భగత్ కి టికెట్ ఇచ్చింది. దీంతో టికెట్ కోసం ఆశించిన వారితోపాటు ద్వితీయ శ్రేణి క్యాడర్ పార్టీని మారుతూ కాంగ్రెస్లో చేరుతున్నారు. బీఆర్ఎస్ ప్రధాన నేతలు ఇప్పటికే కాంగ్రెస్ కండు వను కప్పుకున్నారు. గత 15 రోజుల నుండి అక్కడ వలసలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆ నియోజకవర్గంలో కారు పార్టీ ఖాళీ అవుతుండడంతో గుర్తించిన అధిష్టానం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని పిలిచి భగత్ను గెలిపించే బాధ్యత తీసుకోవాలని ఒత్తిడి పెంచి మరి బాధ్యత అప్పగించినట్లు సమాచారం. అయినప్పటికీ ఎమ్మెల్యే భగత్ తీరు పట్ల అక్కడ కారు కు ఆశలు కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

అలకబూనిన దేవరకొండ, మిర్యాలగూడ నేతలు

దేవరకొండ మిర్యాలగూడ నియోజవర్గాలలో అధికార బీఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు కొనసాగుతుంది రవీంద్ర కుమార్ నాయక్ టికెట్ ఇవ్వద్దని అక్కడ ఆ పార్టీ నేతలు అధిష్టానం కు ఫిర్యాదు చేశారు. ఆయన అధిష్టానం పట్టించుకోకుండా రవీంద్ర కుమార్ కే టికెట్ ఇచ్చారు. ఈసారి ఎన్నికల్లో రవీంద్ర కుమార్ కు సహకరించమని అక్కడి నేతలు బీస్మించుకొని కూర్చున్నారు. అక్కడ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. మిర్యాలగూడ విషయానికొస్తేస్థానిక ఎమ్మెల్యే పై కొంత క్యాడర్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ బహిరంగంగా చెప్పుకోలేకపోతున్నారు. ఇప్పటికే కొందరు గిరిజన నేతలు ఎమ్మెల్యే పై అలకబోని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారిని బుజ్జగించిన ఫలితం లేకుండా పోయింది. గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఎమ్మెల్యే ఆయా సభలలో నోరు జారుతుండడంతో ఆయా సామాజిక వర్గాలలో ఆయన పట్ల అసంతృప్తి నెలకొంది. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ అసంతృప్తి చెలరేగిపోతుంది.

హస్తం గూటికి చేరిన రాజగోపాల్ రెడ్డి

బీజేపీ అగ్రనేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు అనుచరల వర్గం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చింది. కాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు సీటుతోపాటు కేసీఆర్ పై గజ్వేల్ లో పోటీ చేసేందుకు రెండు చోట్ల సీట్లు అడుగుతున్నారు. అతని ప్రతిపాదనపై కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన చేస్తుంది. కాగా ఇప్పటివరకు అక్కడ క్షేత్రస్థాయిలో ఉండి పనిచేస్తున్న నాయకుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది.

మంత్రికి తప్పని వర్గ పోరు

జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి కూడా వర్గ పోరు తప్పలేదు. సూర్యాపేట నియోజకవర్గంలో ఏకచత్రాధిపత్యం సాగించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డికి వర్గ పోరు తలనొప్పిగా మారింది. ఆ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ జానయ్య యాదవ్ పార్టీ వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. అతనిపై అక్రమ కేసులు బనాయించినట్లు ఇటీవల ఆందోళన జరిగాయి. అతను ఇటీవల బిఎస్పి పార్టీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో చేరారు. ఆ పార్టీ నుంచి బిఎస్పి తరఫున జానయ్య యాదవ్ మంత్రికి వ్యతిరేకంగా పోటీ చేయనున్నారు. మరి కొంత మంది సొంత క్యాడర్ లోనే మంత్రిపట్ల అసంతృప్తి ఉన్న బయట చెప్పుకోలేని పరిస్థితి ఉన్నట్లు స్థానిక నేతలు చెప్పుకుంటున్నారు.

మిగిలిన నియోజకవర్గంలో అదే పరిస్థితి

నకిరేకల్, మునుగోడు, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గలలో బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి నెలకొంది. సెట్టింగ్ ఎమ్మెల్యేల పట్ల ద్వితీయ శ్రేణి క్యాడర్లో అసంతృప్తి ఉన్నప్పటికీ బయట చెప్పుకోలేక మదన పడుతున్నారు. వేరే నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తమ రాజకీయ భవిష్యత్తు కోసం వేచి చూస్తున్నారు. తమ నియోజకవర్గాలలో ప్రత్యామ్నాయ పార్టీ నుంచి పెద్దగా భరోసా రాకపోవడంతో అదును కోసం ఓపికతో ఉంటున్నట్లు సమాచారం. ఎన్నికల నాటికి ఆ నియోజకవర్గాల్లో సైతం రాజకీయ సమీకరణలు మారే అవకాశం లేకపోలేదు.

స్వార్థ ప్రయోజనాల కోసం .. కన్నతల్లి వంటి పార్టీకి ద్రోహం చేశారు



● నియోజకవర్గంలో పార్టీని గెలిపించి సత్తా చూపిస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వార్థ ప్రయోజనాల కోసం కన్నతల్లి వంటి పార్టీకి ద్రోహం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం అనంతగిరి మండలం శాంతినగర్‌లోని శశిధర్‌రెడ్డి నివాసంలో ఎన్నికల పరిశీలకులు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నాడు అధికారంలో ఉండి ప్రజాధనాన్ని సూట్ కేసులు నింపుకొని పోయింది ఉత్తమ్ కాదా అని, ఉత్తం అవినీతి ఎవరికి తెలియదని దుయ్యబట్టారు.కోదాడలో పేకాట క్లబ్బులు, మూడుముక్కల ఆట, మద్యం సిండికేట్ ,చేపల చెరువు, నాటు సారా,లాడ్జి వ్యాపారాలు నడిపింది ఉత్తం కాదా అని మండిపడ్డారు.ఐదేండ్లలో నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. దేశానికే ఆదర్శంగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు గడపగడపకు అందుతున్నాయన్నారు. ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ అధికారానికి దూరమైన కొంత మంది స్థానిక శాసనసభ్యులపై దుష్ప్రచారాలు చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సర్వేలు నియోజకవర్గంలో చేయించి అన్ని సర్వేల్లో ప్రజల వెంట ఉన్న బీసీ నేత మల్లయ్య యాదవ్‌కు మంచి పేరు ఉందని గుర్తించి మళ్లీ టికెట్ ఇచ్చి ఆశీర్వదించారన్నారు. పార్టీలో పదవులు పొంది అనుభవించి పార్టీని వీడిన వారిని ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు.నియోజకవర్గంలో శశిధర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో విద్యాసంస్థలను అమ్ముకొని ఉద్యమాన్ని నిలబెట్టారన్నారు.అసంతృప్తిలో ఉన్న శశిధర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష లక్ష్మీనారాయణను మంత్రి కేటీఆర్,కేసీఆర్‌లచే మాట్లాడించి పార్టీ మారకుండా వారు మనస్సు మార్చుకొని బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తూ గెలుపు కోసం కృషి చేస్తారని ప్రకటించారన్నారు.శశిధర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌ల వద్ద మంచి పేరు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమకారులు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ 2018లో వేనేపల్లి చందర్‌రావు వల్లనే పార్టీ టికెట్ కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు నెలల కింద కూడా మళ్లీ బీఆర్ఎస్ టికెట్ తనదేనని చందర్‌రావు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. పార్టీ వీడిన వారిని తిరిగి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకటేశ్వరరావు, శీలం సైదులు,పాలడుగు ప్రసాద్, సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

● ఎన్నికల నిబంధనాలను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదు కలెక్టర్ , ఎస్పీ

నవతెలంగాణ-మునుగోడు



రేపు మునుగోడు మండలంలో జరగబోయే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ , జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు పరిశీలించారు . హెలికాప్టర్ కోసం ఏర్పాటు చేసిన హెల్పడ్ స్థలమును , సభా స్థలంతో పాటు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు . భద్రత ఏర్పాట్లను పరిశీలించి. తదనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. సభ ముగింపు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు . ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలలో వాహనాలను నిలుపుకునే విధంగా బంధ బస్సు నిర్వహించాలని అధికారులకు సూచించారు . తిరుగు ప్రయాణంలో ఎన్నికల నిబంధనాలలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు . 50వేల కు పైన డబ్బులతో ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రయాణం చేయడం ఎన్నికల నిబంధనాలను ఉల్లంఘించినట్లన్నారు . ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో ఇంటలిజెన్సీ ఎస్పీ గంజి కవిత సభ ప్రాంగణం వద్ద ఆరా తీశారు . సభా ప్రాంగణంలో ప్రతిష్టమైన నిఘా ఏర్పాటను ఉంచాలని తమ అధికారులకు సూచించారు. వారి వెంట డీఎస్పీ శ్రీధర్ రెడ్డి , రెవిన్యూ అధికారులు , సీఐలు , ఎస్ఐలు , అగ్నిమాపక దళ అధికారులు , విద్యుత్ అధికారులు , ఆర్ అండ్‌బి అధికారులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి !

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేశారు. మరో రెండు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు సమాచారం. 15 నెలల క్రితం మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపిలో చేరిన విషయం అందరికి తెలిసిందే. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందని ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అధికార బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే పట్టు కాంగ్రెస్‌కు ఉందని భావిస్తున్నట్టు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ కోట్ల రూపాయలు ఖర్చుచేసినా ప్రత్యర్థి తనపై స్వల్ప తేడాతో నెగ్గి నైతికంగా ఓడారన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో తన విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే తాను కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. కెసిఆర్ సర్కారుపై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరినా, నేడు బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటేనన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | అక్టోబర్ 26, 2023 | www.navatelangana.com

నామినేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్



నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కె జెండగే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన కలెక్టరేటు సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు, పరిశీలన, ఫారమ్ 7-ఎ. దరఖాస్తు ప్రిపరేషన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ వంటి అంశాలు చాలా కీలకమైన ప్రక్రియలని వాటిపై కుణ్ణంగా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సిబ్బంది ఎవరెవరు ఏ పనులు నిర్వహించాలనేది ముందే ఏర్పాటు చేసుకొని పూర్తి ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని, 2 కంప్యూటర్స్, స్కానర్, ఫాక్స్, 4 సెట్ల ఓటరు జాబితా, సిసి టివి, వీడియోగ్రాఫర్, వాల్ క్లాక్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మైక్ తప్పనిసరిగా ఉండాలని, అకౌంట్ రిజిస్టర్స్, ఎంసిసి గైడ్లైన్స్, స్పీడ్ ఎక్కువగా ఉన్న ఇంటర్నెట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యారికేడింగ్ వ్యవస్థ పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి నామినేషన్ల పరిశీలన రోజుకు 25 సంవత్సరములు నిండి ఉండాలని, నామినేషన్ వేశాక అభ్యర్థితో ప్రమాణం చేయించాలని, ప్రమాణం చేసినట్లుగా ధృవీకరణ పత్రం ఇవ్వాలని, ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్ల వరకు వేయవచ్చునని, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు సమయమని, నామినేషన్ ఆఖరు రోజున పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సాయంత్రం 3 గంటలు దాటిన తర్వాత నామినేషన్లు స్వీకరించరని తెలియజేయాలని, ఆలోపు వచ్చిన వారికి రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన స్లిప్స్ అందించాలని తెలిపారు. ఎస్సి, ఎస్టి అభ్యర్థికి 5 వేల రూపాయలని, మిగతా వారికి పది వేల రూపాయలు ధరవాతు చెల్లించాలని తెలిపారు. జిల్లాస్థాయి ట్రేట్కనర్స్ నర్సిరెడ్డి హరినాథ్ రెడ్డి నామినేషన్ల ప్రక్రియపై శిక్షణ అందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ ఆదనపు కలెక్టరు ఎ భాస్కరరావు నామినేషన్ల ప్రక్రియ, చేయవలసిన పనులు, చేయకూడనిని వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, తహశీలుదార్లు పాల్గొన్నారు.

'ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు'

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్-165 అంకిరెడ్డిగూడెం వద్ద అనేక ప్రమాదాల వల్ల కొన్ని వందలాది కుటుంబాలు బలైపోతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంకిరెడ్డిగూడెంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వాహన ప్రమాదంలో మరణించడం పార్టీకి తీరని లోటని ఆయన బుధవారం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రాహదారి పక్కనే ఉన్న దివిస్ లేబరేటరీస్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల వందల మంది ప్రజలు చనిపోతున్న దివిస్ యజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ స్పందించకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు.దివిస్ కంపెనీ వద్ద కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డు లేకుండా అక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టకుండా వందలాది మంది చనిపోయి విగిత జీవులుగా మారుతున్నారని జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి దివిస్ యజమాన్యం కానీ ప్రభుత్వం గానీ,వెంటనే ఫ్లవర్ బ్రిడ్జి నిర్మించాలని పలు రాజకీయ పార్టీలు తీర్మానాలు చేసి ఎజెండాలో పెట్టాలని ఆయన చెప్పారు.దొడ్ల ఉషయ్య మరణం పార్టీకి,గ్రామంలో త్రివ నష్టమని, నూతన నాయకత్వాన్ని తయారు చేయడంలో ప్రత్యేక పాత్ర పోషించారని ఎండి జాంగీర్ చెప్పారు.దొడ్ల ఉషయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గడ్డం వెంకటేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు దాసు పాల్గొన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కాంగ్రెస్సే

- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిందని అలాంటి పార్టీని రాష్ట్రంలో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిఎల్పి నేత నేత కుందురు జానారెడ్డి అన్నారు. భువనగిరి మండలం అనాజపురం జిఎస్‌పి గార్డెన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కుందురు జానారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై మాట్లాడారు. లక్షన్నర కోట్లతో పూర్తి చేసిన కాళేశ్వరం కుంగి పోయిందని, వేల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లకి తప్ప వేరే ఎవరికీ అభివృద్ధి పథకాలు అందట్లేదని, పోటీ పరీక్షలు కూడా సరిగా నిర్వహించడం లేదని పేపర్ లీకుల రాష్ట్రంగా తెలంగాణని మారుస్తున్నారన్నారు. అనంతరం నందనం, చీమలకొండూరు, ముస్తాలపల్లి, సూరపెల్లి తండ, తాజ్ పూర్, వీరవెల్లి, పెంచికలపాడు, పోచంపల్లి మండలంలోని ఇంద్రియల్, శివారెడ్డిగూడెం గ్రామాలనుండి సుమారు 400 మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు తంగెలపల్లి రవికుమార్, పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, నాయకులు ఎల్లంల జంగయ్య యాదవ్, చిక్కుల వెంకటేశం, వల్లందాస్ ఆదినారాయణ, గడ్డమీది వీరస్వామి, మట్ట శంకర్ బాబు, ఎంపీటీసీ పాశం శివానంద్, కోట పెద్ద స్వామి, కోట మహేందర్, రావి సురేందర్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, కే సోమయ్య, నానము కృష్ణ, కొండల్, చుక్క స్వామి, చిన్నం శ్రీనివాస్, విట్టల్ వెంకటేశం, పాక వెంకటేష్, గణేష్, ఓరుగంటి నాగయ్య లు పాల్గొన్నారు.

పెయింటింగ్ షాపును ప్రారంభించిన జిట్టా

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ యువ నాయకుడు గుండు అర్జున్ రెడ్డి నూతన పెయింట్ షాప్‌ను బీఆర్ఎస్ నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోమారి సుధాకర్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, కేశవ పట్నం రమేష్, రత్నపురం శ్రీనివాస్, శీలం క్రాంతి రెడ్డి, నవీన్, శంకర్ లు ఉన్నారు.

28న జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

సమాజంలో ఎస్సీలు, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట చేయాలని పలు డిమాండ్లతో ఈ నెల 28న ఉదయం 11 గంటలకు భువనగిరి సుందరయ్య భవన్లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొండమడుగు నరసింహ బుధవారం విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టానికి నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి ఖర్చు చేయాలని, వారి హక్కుల సాధనకై పోరాడాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. నర్సింహ హాజరవుతున్నారని తెలిపారు.

ధాన్యాన్ని పరిశుభ్రంగా మార్కెట్‌కు తీసుకురావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తేమ, తాలు, మట్టిపెల్లలు లేకుండా రైతులు తమ ధాన్యాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కు తీసుకురావాలని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ పద్మజ రైతులకు సూచించారు. బుధవారం అలేరు ఎఫ్‌పిఓ అద్వర్యంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్‌లొ వడ్లకొనుగొలు సెంటర్‌ను ప్రారంభించి ఆమె మాట్లాడారు. శుభ్రంగా ఉన్న ధాన్యానికి మాత్రమే కింటాలుకు రూ.2203 ప్రభుత్వ మద్దతు ధర చెల్లించబడుతుందన్నారు. ఎఫ్ పి ఓ డైరెక్టర్ వస్పరి స్వామి మాట్లాడుతూ పంట కొశాక ధాన్యమును సరిగా అరబెట్టకపోతే గింజలకు తెగుళ్ళు సోకి రంగు మారి పంట నాణ్యత తగ్గే ప్రమాదము ఉందన్నారు. ఈ కార్యక్రమములో అసిస్టంట్ సెక్రెటరీ దివ్యా , సూపర్ వైసర్ ఎస్ శ్రీనివాస్, ముత్యాలమ్మ, అంజనైలు, వ్యవసాయ విస్తరణ అధికారి సి ఎచ్ శివ కుమార్, రైతులు వస్పరి రవికుమార్, డీ నర్సయ్య, హమాలిలు పాల్గొన్నారు.

స్వామిగౌడ్ కుటుంబానికి సంతాపం

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని నెమిలకాల్వకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సీనియర్ రాజకీయ నాయకుడు వంగాల స్వామీ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ప్రముఖులు సంతాపం తెలిపారు. స్వామీ గౌడ్ అంత్యక్రియలు స్వగ్రామం నెమిలకాల్వలో నిర్వహించనున్నారు. సంతాపం తెలిపిన వారిలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రిటైర్డ్ న్యాయవాది వంగాల ఈశ్వరయ్య గౌడ్ ఉన్నారు.

బీజేపీకీ రాజీనామా చేసిన నర్ల కుమార్

నవతెలంగాణ- భువనగిరి

కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బీజెపి సీనియర్ నాయకులు నర్ల కుమార్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, క్రియాశీల సభ్యత్వమునకు రాజీనామా బుధవారం చేశారు. 5సార్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యునిగా భువనగిరి పట్టణ కోశాధికారిగా, ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర మద్దూర్ మోర్చా సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్రములో బీజేపీ అధికారములోకి వస్తుందని మభ్యపెట్టడం జరుగుతుంది. కాని వాస్తవానికి ఒక్క సీటు వచ్చే పరిస్థితి లేదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం)కు సత్తయ్య చేసిన సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మునుగోడు

సీపీఐ(ఎం)పార్టీకి సత్తయ్యచేసిన సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో బోడిశ సత్తయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అమరవీరుల ఆశయాల కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో 1995 నుండి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా, రైతు సంఘం మండల నాయకునిగా పేద ప్రజల కోసం ఎనలేని కృషి చేశారని వారు అన్నారు. కూలీల కోసం, పేద రైతుల కోసం గ్రామస్థాయిలో జరిగిన గ్రామసభలలో పేద ప్రజల సమస్యల పైన అధికారులను నిలదీసేవారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు సాగర్ల మల్లేష్, బొడిశ మల్లేశం, నరసింహ, దొండ వెంకన్న, బొడ్డుపల్లియాదయ్య, నర్రి నారాయణ,మల్లేశం,నరసింహ, బంధువులు పాల్గొన్నారు.



ఓటువేయడానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

- **ఎపిక్ కార్డులో స్వల్ప తేడాలున్నా ఓటు వేయొచ్చు**
- **జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీకర్ణన్**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్)లోని వివరాల్లో స్వల్ప తేడాలున్నా, ఓటరు గుర్తింపు నిర్ధారణ అయిన పక్షంలో ఓటు హక్కు కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. వేరే నియోజకవర్గానికి సంబంధిం చిన ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డును ఆధారంగా చూపి, మరో నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ కేంద్రం లో ఉన్న ఓటును వినియోగించుకోవడానికి వచ్చే వారికి (ఆ పోలింగ్ కేంద్రం ఓటర్ల జాబితాలో పేరున్న వారికి) సైతం ఓటు హక్కు కల్పించాలని సూచించినట్లు తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డు లేనిపక్షంలో,ఒకవేళ ఉన్నా గుర్తింపు ధ్రువీ కరణ సాధ్యం కానిపక్షంలో పోలింగ్ రోజు ప్రత్యామ్నాయ ఫొటో ధ్రువీకరణ పత్రాలను తీసుకువస్తే ఓటు హక్కు కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. తెలంగాణ సహా మరో 4 రాష్ట్రాల్లో శాసనసభ సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఓటరు గుర్తింపు నిర్ధారణ విషయంలో కొత్త మార్గదర్శకాలను జారీ చేస్తూ సీఈసీ ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు (సీఈఓలకు) లేఖ రాసినట్లు తెలిపారు . ఇలాంటి పరిస్థితుల్లో గుర్తింపు తప్పనిసరి, ఓటరు గుర్తింపు కార్డులో ఫొటోలు తారుమారు కావడం, ఇతర లోపాలతో ఓటరు గుర్తింపు ధ్రువీకరణ సాధ్యం కానప్పుడు, కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన జాబితాలోని ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని ఆధారంగా చూపాల్సి ఉంటుందని ఈసీ స్పష్టం చేసిందని తెలిపారు. ప్రవాస భారత ఓటర్లు తమ ఒరిజినల్ పాస్ పోర్టును తప్పనిసరిగా చూపాల్సి ఉంటుందని తెలిపింది. పోలింగ్కు కనీసం 5 రోజుల ముందు పోలింగ్ కేంద్రం పేరు, తేదీ, సమయం, ఇతర వివ రాలతో ఓటర్లకు పోలింగ్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను జారీ చేయాలని ఆదేశించింది. అయితే వీటిని ఓట రు గుర్తింపుగా పరిగణించరాదని స్పష్టం చేసినట్లు తెలిపారు.

నగదుపై నిఘా

- **బ్యాంకు జీరో ఖాతాలపై దృష్టి**
- **రూ.50 వేలు దాటితే సీజ్**
- **వ్యాపారులు, సామాన్యులకు ఇబ్బంది**

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికలు నగదు తోనే ముడిపడి ఉంటాయి.డబ్బులు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తాయి. వీరిని అరికట్టడానికి ఎన్నికల కమిషన్ దృష్టిసారించింది. ఈ మేరకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా నగదు లావాదేవీలపై నిఘా పెంచింది .ఎన్నికల షెడ్యూలు వెలువడడం తోనే జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ సెగ్మెంట్లలో పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందుకు అనుగుణంగానే చెక్‌పోస్టులు, మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు.రూ.50 వేలకు మించి తీసుకెళితే వాటికి సంబంధించిన లెక్కలు తప్పనిసరిగా అధికారులకు చూపి ంచాల్సి ఉంటుంది. లేనిపక్షంలో తనిఖీ అధికారులు వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తారు. నోటిఫికేషన్ జారీ గడువు దగ్గర పడుతున్న క్రమంలో మోడల్ కోడ్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నారు.మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్,బీఎస్పీ, బీజేపీ, ఇతర పార్టీలు పల్లెల్లో, పట్టణాల్లో ప్రచార జోరును పెంచడానికి సిద్ధమయ్యాయి. బీఆర్ఎస్ ఇప్పటికే మండలాల వారీగా సమావేశాలను నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు ఖరారు కానప్పటికీ టికెట్లు ఆశిస్తున్న వారు ప్రచారంలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా బీఎస్పీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్తుంది. సూర్యాపేటలో మాత్రమే బీజేపీ ప్రచారాన్ని షురూ చేసింది.దీంతో జిల్లాలో రాజకీయ వేడి పెరిగింది.ఎన్నికల ప్రచా రానికి కార్యకర్తలు, సభలు, సమావేశాలకు డబ్బులు అవసరం అవు తుండడంతో రహస్యంగా తరలించే ప్రయత్నం లో పార్టీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మండలాల, పట్టణాల సరిహద్దుల్లో పోలీసులు తనిఖీలతో నిఘా పెంచారు.ఎన్నికల సమయంలో నగదు లావాదేవీలపై నిర్లక్ష్యంగా ఉంటే ఇబ్బందులు తప్పవు. సరైన ఆధారాలు చూపకుంటే నగదును సీజ్ చేస్తున్నారు.రూ.50 వేలకు మించి తీసుకెళితే వాటికి సంబంధించిన లెక్కలు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో తనిఖీ అధికారులు వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తారు .24 గంటలు తనిఖీలు చేసే విధంగా బృందాలను ఏర్పాటు చేశారు .చివరకు రైతులు ధాన్యం అమ్మిన డబ్బు లైన రసీదును చూపించాల్సి ఉంటుంది. దీంతో వ్యాపారులు, చిరువ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు నగదును తీసుకెళ్లే సమయంలో ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవలే పలు ప్రాంతాలలో ఎస్పీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. కాగా కోదాడ, సూర్యాపేట ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా భారీ నగదుతో పట్టుబడిన విషయం తెలిసిందే .అదేవిధంగా పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు రోజువారి ప్రచారంలో పాల్గొనేందుకు గాను ఆయా వార్డులలో, గ్రామాలలో గల పలువురికి రోజువారిగా రూ.300 నుండి రూ.500 చెల్లిస్తూ ప్రచారంలో, పర్యటనలో తిప్పు కుంటున్నట్టుగా తెలిసింది. ఇది గాక పలువురిని పార్టీలలో చేర్చుకునే సమయంలో ప్యాకేజీల రూపంలో పార్టీలో చేరే వారికి భారీగా నగదు అందజేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇవన్నీ బాహాటంగానే జరుగు తున్నప్పటికీ వీటిని అరి కట్టడంలో నిఘా వ్యవస్థ విఫలమవుతోందనే విమర్శలు నెలకొన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఎన్నికల సమ యంలో ధన ప్రవాహం ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో బ్యాంకు ఖాతాలపై అధికారులు దృష్టిసారించారు. ముఖ్యంగా జీరో ఖాతాలను పరిశీలిసు ్తన్నారు. 50 వేలకు తక్కువగా నగదు బ్యాంకుల వేస్తే పాన్ కార్డు లేకుండానే జమ చేయడానికి అవకాశం ఉంది. దాటితే పాన్ కార్డు తప్పనిసరిగా చూపాలనే నిబం ధన పెట్టారు .ఈ క్రమంలో జిల్లాలో గల జాతీయ బ్యాం కులు, ప్రైవేటు బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, వ్యాపార సంస్థలు ,పెట్రోలు బంకులు,హోటళ్లు, వస్త్ర ఉత్పత్తి దారులు నిత్యం ఈ బ్యాంకు ద్వారా లావాదేవీలు జరుపు తుంటారు. వీరి కరెంటు ఖాతాలను కాకుండా జీరో ఖాతాల్లో ఎప్పుడు లేని విధంగా నగదు జమ చేస్తే వాటిని పరిశీలించే అవకాశం ఉంది.ప్రధాన పార్టీల అభ్యర్థులు, నాయకులను నగదు టెన్షన్ పట్టుకుంది. అభ్యర్థులు ఖర్చు చేస్తే ఎన్నికల వ్యయం కింద పరిగణిస్తారు.ఈ క్రమంలో తనిఖీ



ల్లో స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువుల విడుదల(రీలీజ్) కోసం జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎవరి నుండైతే నగదు కానీ ,వస్తువులు సీజ్ చేయబడినవో వారు తగు ఆధారాలతో జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పీల్ చేస్తే రూ.10 లక్షల లోపు ఉంటే తగు ఆధారాలు పరిశీలించి వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 లక్షల కన్నా మించిన వాటికి సంబంధించి నగదును గాని, బంగారం, వెండి, వస్తువులు స్వాధీనం చేసుకున్న కేసులలో ఆదాయ పన్ను ,వాణిజ్య పన్నుల శాఖలకు సమాచారం అందించి వారి నుండి క్లియరెన్స్ రాగానే గ్రీవెన్స్ కమిటీ విడుదల చేస్తుందని పేర్కొన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో 24 వ తేదీ వరకు మొత్తం 111 కేసులు సీజ్ అయినవని. ఇందులో 99 నగదు కి సంబంధించిన కేసులు , 3 బంగారం, వెండి కేసులు, 9 ఇతర వస్తువులు అనగా చీరెలు, గార్మెంట్స్, బ్లాంకెట్లు,ఫ్యాన్ లు ,గ్రైండర్లు, హోం అప్లైఅన్స్ లు,ఏసీలు,ఫ్రిజ్‌లు, ఆట వస్తువులు,కుర్చీలు వగైరా ఉన్నవి. ఈ మొత్తం విలువ రూ. 3,37,12,485 కాగా ఇందులో 99 కేసుల నగదు విలువ 1,71,42,180, 3 కేసుల బంగారం ,వెండి వస్తువు ల విలువ 1,02, 00,000, 9 ఇతర వస్తువుల విలువ 63,70, 305 గా ఉన్నది. అదేవిధంగా ఈ 111 కేసులకు సంబంధించిన వాటిలో 72 కేసు లకు సంబంధించి సంబంధితులు జిల్లా గ్రీవెన్స్ కమిటీ కి అప్పీల్లు చేసుకోవడం జరిగింది. ఈ అప్పీల్ల లను పరిశీలించిన మీదట వీటిలో నగదుకు సంబంధించి 63 కేసులను సంబంధించి నగదును. రూ .89,72, 300లను విడుదల చేశారు.బంగారం, వెండి కి సంబంధించి (1) కేసును విడుదల చేశారు. ఈ విలువ రూ .6,00,000 లని ,ఇతర వస్తువులకు సంబంధించి (5) కేసులకు సంబంధించి విడుదల చేశారు.వీటి విలువ రూ.60,15,155 లని మొత్తము (69) కేసులకు సంబంధించి నగదు, వస్తువుల విలువను కలిపి ఇప్పటివరకు రూ .1,55,87, 455 లను విడుదల చేశారు.రూ.10 లక్షల విలువకు పైన ఉన్న (3) కేసులు ఐటి శాఖకు రిఫర్ చేయడం జరిగిందని ఇందులో(2)కేసులు బంగారం, వెండి , (1)కేసు నగదు అని ఈ (3)కేసుల మొత్తం విలువ రూ.1,11,50,000 పేర్కొన్నారు. గ్రీవెన్స్ కమిటీ కి వచ్చిన 72 అప్పీళ్లలో 69 కేసు లకు నగదు ,వస్తువులు విడుదల చేయగా 3 కేసులు ఐటీ కి రిఫర్ అయినవని కమిటీ కి వచ్చిన 100శాతం అప్పీల్లు పరిష్కారమైనట్టు తెలిపారు.ఎన్నికల కమిషన్ నగదుపై నిఘాను పెంచడంతో నిఘాను నాయకులు, అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. అన్ని పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల కోడ్‌పై ఆచితూచి అడుగు వేస్తున్నారు.



మునుగోడులో ముస్తాబవుతున్న ప్రజా ఆశీర్వాద సభ

- నేడు మునుగోడులో సీఎం కేసీఆర్ సభ
- లక్ష మంది తో సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ప్రతి గ్రామం నుండి వందలాది మందిని తరలించేందుకు కసరత్తు
- అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి కూసుకుంట్ల

నవతెలంగాణ-మునుగోడు

రేపు మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లో నిర్వహించే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు ఏర్పాట్లు ముంబరంగ కొనసాగుతున్నాయి . ఈ సభకు లక్షలాదిమంది తో ఈ సభను విజయవంతం చేసేందుకు మునుగోడు నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజలు సీఎం సభకు వచ్చేందుకు స్వచ్ఛందంగా ప్రతి గ్రామం వందలాది మంది తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మునుగోడు నియోజవర్గ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరవేసేందుకు మునుగోడు మండలానికి వస్తున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామం నుండి వందలాదిమంది ప్రజలు తరలివచ్చే విధంగా గ్రామంలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు . సొంత సులాభాల కోసం కాంట్రాక్టుల కోసం కక్కుతి పడి కండువాలు మార్చే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటలను మునుగోడు నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు . కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయిఏం మాట్లాడుతున్నాడో తెలియని తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు . నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ , మండల సీనియర్ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ లు ఎంపిటిసి బొల్లుగి లింగయ్య , పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ , పట్టణ అధ్యక్షులు కుమారస్వామి , సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి వెంకన్న, మండల నాయకులు అయితగొని విజయ్ , దుబ్బరాజు , మునుగోడు వార్డు మెంబర్ ఎడవల్లి సత్యవతి సురేష్ , ప్రణయ్ , వెంకన్న , రవి పాల్గొన్నారు.

విద్యను పునర్ వ్యవస్థీకరణ చేయకపోతే కూనరిల్లిపోయే ప్రమాదం

- చర్చావేదికలో పలువురు ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ విద్య ను పున: వ్యవస్థీకరించకపోతే ప్రభుత్వ విద్య కునారిల్లు పోయే ప్రమాదం ఉందని పలువురు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ [illegible] పాఠశాలలు..గమనం..గమ్యం అనే అంశంపై బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో చర్చ వేదిక ను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి 70 మంది పైగా ఉపాధ్యాయులు హాజరు కాగా వారిలో 17 మంది చర్చల్లో పాల్గొన్నారు. నల్లగొండ జిల్లాలో 1134 ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని, ఇందులో 80 శాతం పాఠశాలలు ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నిర్వహించబడుతున్నాయని, ఈ కారణం వల్ల విద్యార్థుల నమోదు తగ్గుదల, వారి విద్య స్థాయిలో ప్రమాణాల తగ్గుదల జరిగిందని వెల్లడించారు.



ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన అంశాలు....

– ప్రతి తరగతిలో 15 మంది కి తగ్గకుండా విద్యార్థుల సంఖ్య ఉండాలి. ప్రతి తరగతికి ఒక గది, ఒక టీచర్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక తరగతి, టీచర్ ను అదనంగా ఇవ్వాలి.– పాఠశాల నిర్వహణ కోసం సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని చర్చ వేదికకు వచ్చిన ప్రతి ఒక్కరు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ విద్యా పరిరక్షణ వేదిక డి.రాములు, జిహెచ్ఎంలు వెంకటరామిరెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షురాలు బి. అరుణ, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, జి. నరసింహ్మా, రమాదేవి, వెంకన్న , మురళయ్య పి. సైదులు, వై. సైదులు, పి. నరసింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లోనూ నేను ఉంటా

- రూ.7500 కోట్లతో అభివృద్ధి
- ఉమ్మడి జిల్లాలో 12 సీట్లు బీఆర్ఎస్‌కే
- అసంతృప్తులను బుజ్జగిస్తున్నాం
- కాంగ్రెస్ టికెట్ల ప్రకటనతో కిష్కిందకాండ
- గెలుపు ఓకే.. దృష్టంతా మెజార్టీపైనే
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

70 ఏండ్ల పరిపాలనలో జరగని అభివృద్ధిని కేవలం 9 ఏండ్లలో చేసి చూపించాం. ఏదో ఒక సంక్షేమ పథకం రూపంలో ప్రజల ఇంట్లో తాను కనిపిస్తాను. ఎన్నికలలో తన గెలుపు ఖాయం. కానీ దృష్టంతా మెజార్టీ పైన కేంద్రీకరించడం జరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి 'నవతెలంగాణ'తో జరిపిన చిట్‌చాట్‌తో పేర్కొన్నారు.

ఇప్పటికే నియోజకవర్గంలో రూ.7500 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేశారు.. గెలిస్తే ఇంకేమి చేయనున్నారు?

అభివృద్ధి పరంగా సూర్యాపేటను మినీ హైదరాబాద్‌గా మార్చుతా. హైదరాబాద్ ,విజయవాడల మధ్య గేట్వేగా ఉన్న సూర్యాపేటను ఆహ్లాదకరమైన స్పాట్‌గా మార్చుతా.ఐటీహబ్ ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యను రూపుమాపుతా.ఇంకా మనస్సులో నాటుకొని ఉన్న 'అభివృద్ధి విజన్'ను ప్రజల దరికి చేరుస్తా.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్‌ను ఏ విధంగా ఎదుర్కోనున్నారు?

కాంగ్రెస్ పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం లేదు.ఇప్పటికే ఉమ్మడిజిల్లాలోని 12 స్థానాల్లో తమ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు.జరుగనున్న ఎన్నికల్లో తిరిగి 12 స్థానాలను నిలబెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు 'కానుక'గా ఇస్తాం.ఉమ్మడి జిల్లాలో ప్రతిపక్షాలకు నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభల ద్వారా సమాధానం చెబుతాం.జరగబోయే సభలు ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి నాందిగా నిలవనున్నాయి.

కాంగ్రెస్‌తో ఏ విధంగా ఉండనున్నది?

టికెట్ల లెక్కలు తేలక వారు అవస్థలు పడడం ఖాయం. టికెట్ల ప్రకటనతో కాంగ్రెస్‌లో కిష్కిందకాండ ప్రారంభమవుతుంది. వారు సీట్ల కీచులాటలతో ఉంటే బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం వీరి కీచులాటను ఆస్వాదిస్తూ ప్రచారంలో దూసుకుపోతారు.

ఉమ్మడి జిల్లాలో అన్ని పార్టీలు కూడా మీ ఓటమికి టార్గెట్ చేశారు. ఎలా వాటిని ఎదుర్కొంటారు?

మీరు వేసిన ప్రశ్న 100శాతం నిజమే .నేను మామూలు వ్యక్తిని కాదు. నేను జగదీశ్‌రెడ్డిని, అందరి ఎత్తుగడలను ఎలా చిత్తు చేయాలో తెలుసు. ఎంతమంది ఏకమైనా సరే విజయాన్ని అడ్డుకోలేరు. ఎందుకంటే నాకు ప్రజల అండ ఉన్నది.

ఎన్నికల కోడ్ అమలుతో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేయలేక పోయామని బాధ ఏమైనా ఉన్నదా?

కోడు వస్తదని ఊహించలేదు.అయినప్పటికీ గతంలోనే కొన్ని రూ.కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం.టెండర్లు కూడా అయిపోయాయి.పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మిగతా పనులు ఏమైనా ఉంటే అధికారులు చూసుకుంటారు.

ఈసారి హ్యాట్రిక్ సాధ్యమేనా..?

జాతీయ స్థాయిలో సూర్యాపేట నియోజకవర్గంలో రూ.7500 కోట్ల తో అభివృద్ధి ప్రతి ఒక్కరికి కనిపిస్తుంది. ఇదిగాక నియోజకవర్గంలోని ప్రతి గడపకు ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలను అందజేశాం.ప్రజల గుండెల్లో నాతో పాటు నేను చేసిన అభివృద్ధి పదిలంగా ఉన్నది.ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం నల్లేరు పై నడకలాంటిది.ప్రజలే నన్ను మూడోసారి ఆశీర్వదిస్తారు.ఆ ప్రగాఢ విశ్వాసం నాకు ఉంది.

సూర్యాపేట రూపురేఖలు మారాయని మీరు భావిస్తున్నారా...?

గత పాలకుల హయాంలో అభివృద్ధి అనేది నిర్లక్ష్యానికి గురైంది. పాత జాతీయ రహదారిపై ప్రయాణం నరకంగా ఉండేది. గెలంపోటవుులను పట్టించుకోకుండా రహదారి విస్తరణ చేయడం జరిగింది. ప్రస్తుతం పట్టణానికి వన్నె తెచ్చే విధంగా రహదారి ఉన్నది.అదేవిధంగా సద్దుల చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా చేయడం జరిగింది.ఇక్కడే బోటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పాం.ఇంకా మెడికల్ కళాశాల, మోడ్రన్ మార్కెట్, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు,మహా ప్రస్థానం, గురుకుల పాఠశాల, డబల్ ఇండ్ల పంపిణీ, మురుగు నీటి శుద్ధి కేంద్రం,బస్తీ దవాఖానలు,ఐటీ హబ్ ఈ విధంగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి ప్రజల అవసరాలను తీర్చాం.

అసంతృప్తులను ఏ విధంగా బుజ్జగిస్తున్నారు?

టికెట్లు ప్రకటించిన స్థానాలలో సహజంగా టికెట్లు ఆశించిన ఆశావహుల్లో నిరాశ నెలకొంది. వారందరితో కేసీఆర్, కేటీఆర్‌తో పాటు తాను చర్చిస్తున్నాం. మాకు సమయం చాలా ఉన్నది. ఆలోపు అందర్ని బుజ్జగించి అభ్యర్థుల గెలుపులో భాగస్వాములను చేస్తాం.

ఈసారి ఎన్ని సీట్లు గెలవనున్నారు?

ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి నినాదంతో 12 సీట్లు గెలుస్తాం. అదేవిధంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి లకు ఇవే చివరి ఎన్నికలు. ఇక వారు అసెంబ్లీలో అడుగు పెట్టలేరు.

సూర్యాపేటలో మీ విజయం సాధ్యమేనా?

నా గెలుపు ఖాయమే.. కానీ మెజార్టీపై దృష్టి సారించా.

మీకు సరైన ప్రత్యర్థిగా ఎవర్ని భావిస్తున్నారు?

నాకు గట్టి పోటీ ఇచ్చే ప్రత్యర్థి లేడని భావిస్తున్నా. ఈ క్రమంలో టికెట్ ఎవరికి వచ్చినా సరే గెలుపు సునాయాసం.

గత ఎన్నికల్లో మీకు పోటీ నిచ్చిన వారి పరిస్థితి ఏంటి ?

కాంగ్రెస్, బీజేపీలకు పదివేల లోపు ఓట్లు కూడా రావు.వారికి ఘోరపరాభవం తప్పదు.

మీకు ఎంత మెజార్టీ వస్తుందని భావిస్తున్నారు?

చేసిన అభివృద్ధితోపాటు పార్టీలో చేరిన వారితో కలుపుకుని తనకు పడే ఓట్లతో 50 వేలకు పైగా మెజార్టీ సాధిస్తాను. మిరాకిల్ జరిగితే లక్ష మెజార్టీ కూడా రావచ్చు.

మళ్లీ ఎన్నికల్లో మీరు గెలిస్తే ఉపముఖ్యమంత్రి పదవి వస్తుందని ఆశించవచ్చా?

దళితులకు, ముస్లిములకు ఉపముఖ్యమంత్రి పదవి దక్కుతాయి.కేసీఆర్ నిర్ణయమే శిరోధార్యం. రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్‌ను మరోమారు సీఎంగా చూడాలని కోరుకుంటున్నారు. వారి ఆశీర్వాదంతో అన్ని ప్రాంతాలలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయం.

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎన్నికల విధులు ప్రతి ఒక్కరూ పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు యమ్ సీసీ, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ,వీఎస్‌టీ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈవీయంస్స ఫస్ట్ ర్యాండమేజేషన్ పూర్తయ్యిందని, సెకండ్, థర్డ్ ర్యాండమజైషన్ త్వరలో పూర్తి చేయనున్నామని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలలోపీడబ్ల్యూడీ ఓటర్స్, 80 ఏండ్లు నిండిన వయోవృద్ధులకు బీఎల్‌ఓలు 12D దరఖాస్తులు, ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్ లిస్ట్ ప్రకారం అట్టి వారిని గుర్తించి పోస్టల్ బ్యాలెట్ గురించి వివరించి అవసరమైనచో నమేదుచేసి 12డీ వారికి అందజేయాలన్నారు.వారు పోలింగ్‌బూత్‌కు వచ్చేందుకు రవాణా సదుపాయం కల్పించిందన్నారు. వచ్చేనెల 3న ఎన్నికల నోటిఫికేషన్ రానుందిని నాటి నుండి ఐదు రోజుల్లోగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోరుతూ ఫారం 12డీ దరఖాస్తులను స్థానిక ఎన్నికల అధికారికి నవంబర్ 8వ తేదీ లోపల సమర్పించాలనితెలిపారు. రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల కరెంటు, వెబ్ కాస్టింగ్,ఏఎంఎఫ్, బీఎంఎఫ్ పోలింగ్‌కు ఏడు రోజులు ముందుగానే పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగా ఓటు కొరకు దరఖాస్తు చేసుకునే వారి వివరాలను పరిశీలించాలని, ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి నమోదు చేసుకునే కొత్త ఓటర్ల వివరాలు తప్పకుండా విచారణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు నందు 24/7 తనిఖీలు చేపట్టాలని విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఓ జి.వెంకటేశ్వర్లు, జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గ్యారంటీ లేని కాంగ్రెస్ డిక్లరేషన్‌ను ప్రజలు నమ్మరు

- నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బడుగుల

నవతెలంగాణ-నకిరేకల్

గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ను తెలంగాణ ప్రజలు నమ్మరని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తరహాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తామని డిక్లరేషన్ ను ప్రకటించడాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు రూ. 200 రూపాయల పింఛన్ ఇవ్వలేని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 4000 పింఛన్ ఇస్తామంటే ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పదవి కోసమే నలుగురు పోటీ పడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేసులో ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం కన్నా పదవుల పైనే ఎక్కువ ధ్యాస ఉందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మారం వెంకటరెడ్డి, మాద నగేష్ గౌడ్, బొప్పని సురేష్, పెండెం సదానందం, ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, అబ్బ గోని శ్రీనివాస్, గుర్రం గణేష్, ఎండి మోయిస్ పాల్గొన్నారు.





బహుజన్ సమాజ్ పార్టీకి అండగా ముస్లిం మైనార్టీ మౌలానా సంఘం.

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని పీఎస్ఆర్‌సెంటర్‌కు చెందిన ముస్లిం మైనారిటీ మౌలానా సంఘం వారు బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌ను బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గ ముస్లింలంతా ఏకమై బహుజన్ సమాజ్ పార్టీ కి ఓట్లు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు.పట్టణంలో అభివృద్ధి పేరుతో అరాచకాలు చేస్తున్నారని ముస్లిం మైనార్టీలకు మభ్యపెట్టి ఓట్లు వేయించుకుంటున్నారని తెలిపారు. బహుజనులలో మైనార్టీ వర్గం కూడా కీలకమే అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరులంతా ఏకమై బహుజన పార్టీని గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ రావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా, మౌలానా అబ్దుల్ గఫార్, అబ్దుల్ జబ్బర్ రషీదీ, హఫీజ్, అబ్దుల్ హమీద్, మహమ్మద్ గుఫ్రాన్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- ఇంటింటి ప్రచారంలో పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మరొకసారి ఆస్వాదించండి భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. బుధవారం పోచంపల్లి మున్సిపాలిటీ వార్డులలో పర్యటించి ప్రజలతో ముఖాముఖి కలిసి వారి సమస్యలను తెలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విరాళంగా ఎల్‌ఈడీ బల్బులు అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గణపవరం గ్రామంలోని శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయంకు విద్యుత్ శాఖ అసిస్టెంట్ లైన్‌మెన్ తుల్లూరు కోటేశ్వరరావు మంగళవారం మూడు ఎల్‌ఈడీ బల్బులు విరాళం గా బుధవారం గ్రంథాలయ చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మెన్ మాట్లాడుతూ ఆయన గతంలో గణపవరంలో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పని చేశారన్నారు.ఈ సందర్భంగా దాతను గ్రంథాలయ కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. దాతలు సహకరించి గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

'కమీషన్ల కక్కుర్తితోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగింది'

నవతెలంగాణ-చౌటుప్పల్

కమీషన్ల కక్కుర్తితోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అందోజు శంకరాచారి విమర్శించారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి ఎకరాల మాగాణికి నీళ్లందిస్తామన్న కాళేశ్వరం ప్రాజెక్టుతో నాలుగు కోట్ల ప్రజలను మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు సుభాశ్‌చంద్రబోస్, మున్సిపల్ అధ్యక్షులు సుక్క లింగస్వామి, కత్తుల నర్సింహా, మస్కు నర్సింహా, కత్తుల పరమేశ్, సుక్క ప్రమీల, కాసోజు వాణి, మాడ రమేశ్ పాల్గొన్నారు.



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-నాగారం

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ బ్రహ్మయ్య హెచ్చరించారు.బుధవారం నాగారం మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు గుంతకండ్ల పిచ్చిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలుసుకున్న తహసీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకొని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇలాంటి కార్యక్రమాలు చేయరాదని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.అనంతరం విగ్రహాన్ని పరదాలతో మూసి వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, ఎస్సై సైదులుగౌడ్, ఎంపీఓ దారా శ్రీనివాస్, సూపరింటెండెంట్ ముత్తయ్య, పంచాయతీ సెక్రెటరీ, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్) ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్ కు రూ.2203లు,సాధారణ రకం రూ.2180లు గా నిర్ణయించిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కల్లాల వద్ద ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర ఈ కార్యక్రమంలో మండల వ్యవసయాధికారి నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శశి బిందు, మానిటరింగ్ అఫిసర్ జమిల్ అహ్మద్ పిఏ ఎస్సిఎస్ సెక్రెటరీ శేఖర్, సిబ్బంది యాదయ్యరవి తేజ, రైతులు పాల్గొన్నారు.

బుజ్జగింపులతో వెనక్కు తగ్గిన పరమేశ్వర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆలేరు మాజీ జెడ్పీటీసీ, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన బొట్ల పరమేశ్వర్, రానున్న శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గొంగిడి సునీతకు సహకరించాలని కోరుతూ మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేయడంతో ఆలేరు నుంచి పోటీ చేయొద్దని నిర్ణయించుకున్నారు. గత కొంతకాలంగా ఆలేరు నుంచి శాసనసభ ఎన్నికలలో పోటీకి సిద్ధమని పత్రికముఖంగా ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మంత్రి హరీష్ రావు, ఇతర సీనియర్ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాకే,తను పోటీ నుంచి విరమించుకుని, పార్టీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఈ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయానికి అహర్నిశలు కృషి చేయనున్నట్టు బొట్ల పరమేశ్వర్ పేర్కొన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల. తారక రామారావు ని కలిసి చర్చించానన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 29న కోదాడలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని నల్లబండగూడెం సాయిబాబా ఆలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో బొల్లం మల్లయ్య యాదవ్ గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభ సన్నాహక కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికలు ఏకపక్షమేనని భారీ విజయంతో భారత రాష్ట్ర సమితి విజయ డంకా మోగించబోతుందని ప్రతిపక్షాలు ఎన్ని



కుట్రలు కుతంత్రాలను చేసినా రాష్ట్రంలో ప్రజలంతా సీఎం కేసీఆర్ వెంట ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన కావాలని నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారని ఎప్పుడో ఒకసారి ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే టూరిస్ట్ నాయకులు కాకుండా నిత్యం ప్రజల మధ్యనే ఉండే ప్రజనాయకుడు అందుబాటులో ఉండే సేవకుడు మల్లన్న కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, సమన్వయ కమిటీ సభ్యులు జమ్మలమూడి నారాయణ రావు,గంటా శ్రీనివాసరావు, యరమాల బెంజిమెన్, శంకరశెట్టి కోటేశ్వరరావు, బాలేబొయిన వేలాద్రి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు,యెడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ యరమాల క్రాంతి, యరమాల శ్రీను,కొండా సైదులు, బట్టు కోటేశ్వరరావు,గుంజా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షకు కారకులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

దళితులపై వివక్ష చూపిన అగ్రవర్ణాలపై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న రోజులలో ప్రజలంతా కులాలు, మతాలు మరిచిపోయి అంత సమానంగా బతుకుతున్న తరుణంలో ఆత్మకూరుఎస్ మండలపరిధిలోని మిడతనపల్లి గ్రామంలో అగ్రవర్ణాలు దళిత మహిళలపై బతుకమ్మలు ఆడకుండా నిషేధించడం మాట్లాడుతామని పేరుతో పిలిచి వారిపై వివక్షకు పాల్పడి అవమానించిన అగ్రకులాల వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . దళిత బాధితులకు న్యాయం జరిగేలా కోరుతూ దళితులపై వివక్ష చూపే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నిధాన్ పల్లి, ఇంద్రపాలనగరం గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మొదట నిదాన్ పల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, కాటేపల్లి సిద్ధమ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాస్ విక్రమ్, వరకల మొగులయ్య, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, కోళ్ల స్వామి, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, దోమల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి, ఆలేరు టికెట్లు సీపీఐకి కేటాయించాలి

నవతెలంగాణ-రాజపేట

భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో సీపీఐకి ఎంతో చరిత్ర కలిగి ఉన్నదని కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదిరితే సీపీఐ అభ్యర్థికే భువనగిరి, ఆలేరు టికెట్ కేటాయించాలని డిమాండ్ సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గోదా శ్రీరాములు సిపిఐ పార్టీ నుంచి ఆలేరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేయాలని కోరారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది.బుధవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు, మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం ,తుర్కపల్లి మండలం వేలుపల్లి ,ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి ,గుండాల మండలం ఆలేరు మండలం రాఘవపురం, రాజపేట మండలం పిట్టలగూడెం నుండి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి ,మధుసూదన్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత ,నాయకులు మహేందర్ గుల్లపల్లి భరత్, బందారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య భార్య బీర్ల అనిత బుధవారం పట్టణంలోని ఆరో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ,సీనియర్ నాయకులు కాటబత్తిని ఆంజనేయులు, ఆరోవార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్ ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కి మరొకసారి అవకాశం కల్పించాలని కోరుతూ, అభివృద్ధిని చూసి ఓటేయాలని ఎమ్మెల్యే సతీమణి పైల వనిత శేఖర్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని హన్మాపురం, మన్నె వారి పంపు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. భువనగిరి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయసేదేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జడ్పిటిసి సుబ్బులు బీరు మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, మన్నె వారి పంపు సర్పంచ్ బోయిని పాండు, ఉప సర్పంచ్ భానుచందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అతికము లక్ష్మీనారాయణ, బి ఆర్ ఎస్ నాయకులు నాగపురి కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్, టిఆర్ఎస్ నాయకులు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బుడిగే పెంటయ్య గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ ఆధ్వర్యంలో బి ఆర్ యస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన రఘునాథపురం గ్రామనికి చెందిన రైతులు కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. సుమారు 150మంది టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్, భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండల కేంద్రంలో బుధవారం మార్కండేయ నగర్, సిల్క్ నగర్, క్రాంతి నగర్ నుంచి వివిధ పార్టీలకు సంబంధించిన పద్మశాలిలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇ కార్యక్రమంలో ఎమ్‌పి .ఎజాస్, వల్లెపు. ఉప్పలయ్య, నాలుగో వార్డ్ కౌన్సిలర్. సమంతా రెడ్డి, యాదగిరి, అదృష్ట రావు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో వనపర్తి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం వారి కుటుంబానికితెలంగాణ యువసేనా ఆధ్వర్యంలో బుధవారం 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుకూరి నరేష్, ఎడ్ల శ్రవణ్ కుమార్ రెడ్డి, శేఖర్ రెడ్డి , రసమల మహేందర్, కర్ణాకర్, ప్రశాంత్, వంశీ శేఖర్, శరత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములపై కమ్యూనిస్టుల ప్రభావం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ, ప్రజాపంతా, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, ఇండిపెండెంట్‌లు ఎన్నికల రన రంగంలో నిలుస్తుండడంతో ప్రధానంగా బరిలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపోటములు ప్రభావితం చేయనున్నాయి. అలాగే ఇరు పార్టీలలో చేరికలు, రాజీనామాల జోరు కొనసాగుతోంది. ప్రజా ప్రతినిధులు, మండల ,పట్టణ గ్రామస్థాయి పెద్ద నాయకుల నుండి కార్యకర్తల వరకు పార్టీలలో వలసలు పెరిగాయి. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని అయోమయ పరిస్థితి. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కంచుకోటైన ఆలేరు నియోజకవర్గం, కమ్యూనిస్టు నాయకులు ఆరుట్ల. కమలాదేవి, ఆరుట్ల. రామచంద్రారెడ్డి, రావి.నారాయణరెడ్డి ఇతర కమ్యూనిస్టు నాయకులను స్మరించుకుంటూ ఆలేరు నియోజకవర్గంలో ప్రచారాలు సాగుతున్నాయి. ముఖ్య మంత్రి కేసీఆర్ కు బిడ్డగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకురాలుగా పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందిన సునీత, గత తొమ్మిది సంవత్సరాలుగా, రెండు పర్యాయాలుగా , శాసన సభ్యురాలుగా, రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా, ఎమ్మెల్యే కొనసాగారు. తన భర్త ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి. మహేందర్ రెడ్డి సహకారంతో, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీ, పల్లా. రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు,సంతోష్ రెడ్డి ,రాజ్యసభ సభ్యులు బడుగుల. లింగయ్య యాదవ్ అండ దండలతో, ఉద్యమ పాఠాలను మెట్లుగా చేసుకొని , నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటూ జిల్లాలోనే తనదైన శైలిలో పనిచేశారు. శాసనసభకు మూడోసారి పలు సవాల మధ్య , హైట్రిక్ విజయం సాధించాలనే తపనతో పోటీ లో నిలిచారు. ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద. బిక్షమయ్యగౌడ్, ముఖ్యమంత్రి కేసీఆర్ , టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ల సూచనల మేరకు, గొంగిడి.సునీత మహేందర్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ, నియోజకవర్గంలో తన వంతు బాధ్యతగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గేలుపే లక్ష్యంగా బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, శాసనసభ అభ్యర్థి బీర్ల. ఐలయ్య గెలుపు లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గ్రామ, గ్రామానా తిరిగి ఎప్పుడు ప్రజ సమస్యలు తెలుసుకుంటూ , ఆర్థిక సహాయం అందజేస్తూ, పనిచేశారు. పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. తండాలు పల్లెలను కలియతిరిగారు. సీసీ అధ్యక్షులు ఏ రేవంత్ రెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ఇతర నాయకులను కలుపుకొని , తనను ఆలేరు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మొదటి విడత ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి.సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ , ప్రభుత్వ పథకాలు, ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఇంటింటికి చేరిన లబ్దిని వివరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలోకి ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు చేరుతున్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రం మొదలుకొని రాజపేట, తుర్కపల్లి ,బొమ్మలరామారం , ఆత్మకూరు, మోటకొండూరు , గుండాల , యాదగిరిగుట్ట మండలాలు, గ్రామాల లో పోటా పోటీన ప్రచారం టిఆర్ఎస్ కాంగ్రెస్ కొనసాగుతుంది. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య పేరును అధిష్టానం ప్రకటించిన వెంటనే ప్రచారంలో ఐలయ్య దూకుడు పెంచారు. మండలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రజా చైతన్య యాత్రలో భాగంగా నియోజకవర్గంలో ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అలేరు అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రజల్లోకి వెళ్తున్నారు.ఆలేరు నియోజకవర్గంలో సిపిఐ ఎం, సిపిఐ పోటీ చేసేందుకు కసరత్తు నిర్వహిస్తున్నాయి బిజెపి, టిడిపి, ఇతర పార్టీలు అభ్యర్థిని ప్రకటించడంలో, ప్రచారంలో వెనకబడి ఉన్నాయి.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం రాఘవపురం గ్రామం నుండి పాల సంఘం చైర్మన్ శీలం. వెంకట్ నరసింహారెడ్డి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు, గడప. మల్లయ్య ఆధ్వర్యంలో 150 మంది కార్యకర్తలు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్. ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల. ఉపేందర్, పొద్దుటూరి.రమేష్, శివ ,సాంబరజ్, నర్సింగరావు, నాగరాజ్ , నాగరాజ్, గణేష్ సత్తయ్య ,సత్తయ్య రవీందర్ , స్వామి, బిరయ్య, కిష్టయ్య, యాదయ్య, శ్రీశైలం, క్రాంతి, హరీష్, శివ కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు.



గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బుధవారం, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే బీరు మల్లయ్య ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలతో పిట్టలగూడెం ఎస్సీ కాలనీ లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, మల్లపురం బి ఆర్ ఎస్ పార్టీఇంచార్జ్ దాతరపల్లి ఎంపీటీసీ కల్నె ఐలయ్య పాల్గొని, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి, కర్రె సత్తయ్య, ఒగ్గు బిక్షపతి, గోపి ఎల్లయ్య గోపి కృష్ణ స్వామి, గుజరాతి రాము, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, మధు, రాజు, రమేష్, శ్రీకాంత్, శ్రీశైలం శేఖర్, రాజు, మల్లేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రామాజీపేట గ్రామంలో సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట ఎన్నికల ఇంచార్జి సీసా నర్సింహులు, గ్రామశాఖ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, బూత్ ఇంచార్జీ ఆరె స్వామి గౌడ్, కల్లూరి రఘుపతి రెడ్డి, గడ్డం దేవేందర్, కొండపురం ఆంజనేయులు, జాగిళ్లపురం ఆంజనేయులు, ముక్క ఆనందం, బండారి పరుషరాములు, మొగిలిపాక భాస్కర్, బొట్టు కిరణ్, మొగిలిపాక మహేందర్, యాట పరుషరాములు, అయిలయ్య, రమేష్, రమేష్, ప్రకాష్, మహేష్, అశోక్, వంశీ పాల్గొన్నారు.

జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా నవీన్‌కుమార్

నవతెలంగాణ-రాజాపేట

పారు పల్లి గ్రామంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా గ్రామానికి చెందిన మోత్కుపల్లి నవీన్ ను బుధవారం జరిగింది. ఎందుకు సహకరించి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా భూపతి మహేష్, గౌరవ అధ్యక్షుడిగా భూపతి మోహన్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రవీందర్, కార్యదర్శిగా భూపతి బాలకిషన్, కోశాధికారిగా భూపతి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా భూపతి శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో , భూపతి శ్రీకాంత్, తాళ్లపల్లి భరత్ కుమార్, బాలరాజు, సూర్య ,బాలరాజు, శివాజీ, ఈశ్వర్, భరత్, ప్రవీణ్ ,నవీన్ ,శివాజీ, చరణ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చేగురి జంగయ్య అద్వర్యం లో గ్రామ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. సమావేశానికి గ్రామ ఇంచార్జ్‌లు మాజి జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ , రైతు బంధు సమితి అధ్యక్షులు పనుమటి మమతా నరేందర్ రెడ్డి, మాంధాపూర్ గ్రామ సర్పంచ్ సాగర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ని గెలిపిస్తాయని అన్నారు. రాబోవు ఎన్నికలలో అనుసరించాల్సిన విషయాలను కార్యకర్తలకు తెలియజేశారు. అనంతరం గ్రామ మాజి ఉప సర్పంచ్ పాక చెన్నయ్య, పాక లింగయ్య, చేగూరి పాండు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం సిద్ధం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాసనసభ ఎన్నికలలో నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెకు తిరిగేందుకు, ప్రజల వద్ద ప్రచారం, సభలు నిర్వహించేందుకు, పచార వేదిక రెండు వాహనాలపైన, ఆలేరు శాసనసభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి. సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఇరువురు విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు, ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ వాహనాలను సిద్ధం చేసింది. అధికారంలోకి రాగానే, ప్రభుత్వం అమలు చేయనున్న మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలియజేస్తూ , రథంపై ఇరువైపులా స్పీకర్ బాక్సులు ఏర్పాటు చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్, ఆలేరు శాసనసభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్పు , ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఫోటోలు ముద్రించారు. వాహనంపై దాదాపు 20 మంది నిలుచుని ప్రసంగించేలా వేదికను సిద్ధం చేశారు.

జిల్లా ప్రధాన అధికారి ఆదేశాలు అమలయ్యేనా!

- జేసీకి ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్
- ఆర్డీవో కు బాధ్యతలను అప్పగించిన జెసీ
- నివేదిక ఇవ్వాలని తాసిల్దాను ఆదేశించిన ఆర్డీవో
- నేడో, రేపో జెసి వద్దకు నివేదిక
- తహసీల్దార్ నివేదికలో ఏంఉండబోతుంది

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీవో 59 ముసుగులో నల్గొండలో కొందరు జర్నలిస్టులు కాజేసిన ప్రభుత్వ భూములపై జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శరవేగంగా దర్యాప్తు జరుగుతుంది. అక్రమంగా పట్టాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ కర్ణన్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు ఎంక్వైరీ బాధ్యతలను అప్పగించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ప్రత్యేక ఎంక్వయిరీ అధికారిగా నల్లగొండ ఆర్డీఓ రవిని నియమించి విచారణ జరిపి నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఆర్డీవో ఆదేశానుసారం విచారణ చేపట్టిన నల్లగొండ తహసీల్దార్ విచారణను పూర్తి చేసినట్లు తెలిసింది. నివేదికను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు నేడు విచారణ రిపోర్టర్ ను అందజేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అయితే విచారణలో ఏం తేలింది. అనే విషయం మాత్రం గోప్యంగానే ఉంది. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకుల తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని స్థల క్రమబద్ధీకరణను రద్దు చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోపక్క భూ కబ్జాలకు పాల్పడిన జర్నలిస్టులు అధికారులపై ఒత్తిడి తెచ్చి, బేరసారాలు కుదుర్చుకునే కార్యక్రమంలో ఉన్నారని అయినప్పటికీ జిల్లా అధికారులు మాత్రం న్యాయం వైపు నిలబడతారని, న్యాయాన్ని గెలిపిస్తారని హౌసింగ్ సొసైటీ నాయకులు పేర్కొంటున్నారు. అయితే తహసీల్దార్ ఏవిధంగా విచారణ చేశారు? నివేదికలో ఏమి ఉండబోతోంది..? తనిఖీ నివేదికను ప్రజలు అంగీకరిస్తారా..? లేదా తిరస్కరిస్తారా..? అందులో ఉన్న మతాలబు ఏంటి అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఫంక్షన్ హాల్ ప్రారంభం

నవతెలంగాణ-కట్టంగూర్

మండల కేంద్రంలోని ఈదులూర్ రోడ్డు నందు పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన బి.ఎన్. గౌడ్ ఫంక్షన్ హాల్ ను పెద్ది హిమబిందు తో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, జడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్ లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మల్లారం సర్పంచ్ దాసరి సంజయ్ కుమార్, పామనగుండ్ల సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య , బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు చౌగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, నాయకులు అంతటి గోపాల్, రాచకొండ యాదయ్య గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, కొంపల్లి లక్ష్మయ్య, పోగుల అంజయ్య మిట్టపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై అభ్యర్థులను నిలదీయండి

నవతెలంగాణ-నకిరేకల్

పాలకవర్గాల మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మరోసారి మోసపోవద్దని, ఓట్లకోసం గ్రామాలకు వచ్చే వివిధ పార్టీలు అభ్యర్థులను అభివృద్ధిపై నిలదీయాలని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు. బుధవారం శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు -కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలువేరు జానయ్య, పి.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు వెంకన్న, ప్రతినిధులు గుగ్గిళ్ల రాములు, సిలువేరు అజిత్, నోముల రాజు, సందీప్, యారప్రణయ్ పాల్గొన్నారు

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని మేటి చందా పురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఏరుకొండ అబ్బయ్య,బొల్లోజు శంకరా చారిని బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్, సీనియర్ నాయకులు ఏరుకొండ లింగస్వామి ,సీనియర్ నాయకులు శిలువేరు రమేష్ సీనియర్ నాయకులు లపంగి బిక్షం,దొడ్డి శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బిఆర్ఎస్ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని12, 37, 39 వార్డులలో బి ఆర్ ఎస్ పార్టీ నల్లగొండ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య,కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, 37 వ వార్డు ఇంచార్జ్ వీరమల్ల భాస్కర్, 39 వ వార్డు ఇన్‌చార్జ్ మామిడి పద్మ, తదితరులు ఉన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పీఏపల్లి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిర పాలన,సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు.బుధవారం గుడి పల్లి మండల కేంద్రం తోపాటు ఘట్టు నెమలిపురం,మాదాపురం,జి.భీమన పల్లి,ఘనిపల్లి,ఘన పురం కేశమనేని పల్లి,పోల్కం పల్లి,చిలక మర్రి,రోళ్ళ కల్ గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ విడుదల



చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజ ఆమోదయోగ్యంగా ఉందని, రైతులతో పాటు, అర్హులైన పేదలకు రూ.5 లక్షల బీమా, అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు,విడతల వారిగా ఆసరా పింఛన్ల,రైతు బంధు సహాయం పెంపు, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, అర్హులైన పేద కుటుంబాలకు రూ. 400 కే సిలిండర్ వంటి జనాకర్షక పథకాలు బీఆర్ఎస్ పార్టీని మూడవ సారి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ యెల్గూరి వల్లప రెడ్డి ,మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్ యాదవ్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు ఎం.ఏడుకొండల్ యాదవ్,రేటినేని ముత్యం రావు,కే.జనార్దన్ రెడ్డి,యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, జే.స్వామి నాయక్,ఆర్.చంద్రు నాయక్, యర్ర యాదగిరి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి..!

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవ తెలంగాణ - నార్కట్ పల్లి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి. అని మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని., మాధవ ఎడవల్లి, పోతినేనిపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు . అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాధవ ఎడవల్లిపోతనేనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీ లో చేరిన వారిలో రూపాని సందీప్ రూపని, సైదులు గొలుసుల రాఘవేందర్, కర్రె యాదయ్య, కర్రె నరేష్ ,కర్రె మహేష్ ,కర్రె నవీన్ ,వేమిరెడ్డి సత్తిరెడ్డి ,ఎడమ లచ్చయ్య ఇప్పలపల్లి రమేష్, రూపాని దయాకర్ ,ఏనుగుల శివ రెడ్డి, శంకర్ రెడ్డి, చెంబులింగం శివాజీ ,సిద్దు శ్రీకాంత్ ,మచ్చ వెంకన్న ,గట్టు శ్రీశైలం, గుర్రం సైదులు, లింగస్వామి, శ్రీనయ్య గణేష్, ఆదిమల్ల నరసింహ ,ఆదిమల్ల వేణు బీంపాక రవి , స్వామి కాంగ్రెస్ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమెట్ట మెదటగా కాంగ్రెస్ పార్టీ జెండా మీ గ్రామం నుండే ఏగురవేయించారు ..ఆరు గ్యారెంటీలని విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్తే 95శాతం ఈ గ్రామంలో వన్ సైడ్ వేయవచ్చన్నారు. నవంబర్ 30 నాడు



చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షులు బత్తుల ఉష య్య, మాజీ జెడ్పిటిసి సత్తయ్య ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

రహదారి పనుల కు శ్రీకారం

నవతెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్ పల్లి పట్టణంలో పాత జాతీయ రహదారి-9 విస్తరణ పనులు నాణ్యతగా లేక కాలువల నిర్మాణం ఆపివేసి బస్టాండ్ ప్రాంతం లో మురికి నీటి నీ రోడ్డుపై వదిలేసి విధ్వంసం సృష్టించారని. నవతెలంగాణ దినపత్రిక లో బుధవారం విస్తరణ.. విధ్వంసం అనే శీర్షికతో . ప్రచురితమైన కథనానికి బుధవారం అధికారులు స్పందించి రహదారి పనులకు శ్రీకారం చుట్టారు. మురికి నీటిని రోడ్డు పైకి రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. మురికి కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. నవతెలంగాణ సమస్యను పరిష్కరించే విధంగా కథనం రాసినందుకు స్థానికులు అభినందించారు. స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామాలలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్య ఆత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలలో బుధవారం దేవరకొండ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. డి.ఎస్.పి గిరిబాబు ,సీఐ నాగభూషణరావు ఆధ్వర్యంలో మండలంలోని తాటి కోల్ ,కొమ్మ పెల్లి, కమలాపూర్, దేవరకొండ పట్టణంలోని పలు వీధుల గుండా పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని, ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసే విధంగా ముందస్తుగా కవాతు నిర్వహించారు.

సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం

నవతెలంగాణ-చండూరు

మునుగోడు లో గురువారం నిర్వహించే బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయ్యాలని గట్టుప్పల బి ఆర్ స్ మండల కన్వీనర్ ఇడం కైలాసం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా మునుగోడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నాట్లు తెలిపారు.బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే విదంగా ఘట్టుప్పల మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయ్యాలని తెలియజేశార పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కేతెపల్లి

కేతపల్లి మండలం చికటిగుడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుద్దే గణేష్, మాజీ వార్డు మెంబర్ కోట సైదయ్య, ఏగ్గేడి సత్యనారయణ, యగ్గిడి వినోద, బుద్దే సురేష్, బుద్దే మధు, నవీన్, ఏనాసు రాకేష్, బర్రి సాయి, కోట రాఘవేందర్, ఆలుదాసు సైదులు, సాదే నవీన్, కోట నవీన్, వెంబటి బక్కయ్య, వడ్డే సతీష్, కోట పూర్ణ చందర్ రావు, సల్లోజు జానకమ్మ, గున్న స్వాతి, కోట పద్మ ఉన్నారు.

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని నక్కపల్లి గ్రామ నికి చెందిన కాంగ్రెస్ నాయకుడు డెంకల నరేష్ పార్టీకి రాజీనామా చేసి.జడ్పీ పీ చైర్మన్ బండ నరెందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా .ఆయన .కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదమాధవి నరసింహ ,మాజీ ఎంపిటిసి చినేటి సత్తయ్య ,ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు , మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవి , గద్దపాటి సైదులు ,గుత్తా కరుణాకర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు విష్ణుమూర్తి,టిఆర్ఎస్ నాయకులు డెంకల సత్తయ్య ,భాషాపాక బిక్షమయ్య ,సింగారపు యాదయ్య ,కంచర్ల విజయ్ కుమార్ రెడ్డి తదితులున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వీరేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో... భూతాల నర్సింహ, ఆరూరి నర్సింహ, ఆరూరి మచ్చగిరి, ఆరూరి నరసింహ ,ఆరూరి శంకరయ్య, దొడ్డి బీరయ్య, రాచమల్ల తిరుమలయ్య, రాచమల్ల మహేష్, దొడ్డి సతీష్, గుడుగుంట్ల బీరయ్య, ఏల్లి మల్లయ్య, బైరుగొండ గోపి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.